జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | సోమవారం 8 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలి

- కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన..
- 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు.

**అమరావతి**

కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. - మిగతా3లో

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

# సరికొత్త వ్యూహం

- పిఠాపురంపై ఫుల్ ఫోకస్..
- నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం
- ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?
- కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటు
- గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఈ కమిటీలో సభ్యులు



**అమరావతి**

నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. 2024 ఎన్నికల్లో వంద శాతం విజయం సాధించి.. దేశ చరిత్రలోనే జనసేన రికార్డ్ సృష్టించింది. ఆ పార్టీ అధినేత పవన్.. పిఠాపురం వేదికగా అసెంబ్లీకి వెళ్లి డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పవన్.. నియోజకవర్గంపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టలేని పరిస్థితి. కార్యకర్తలకు సమయం కేటాయించడానికి కూడా వీలు పడటం లేదు. వీటిని అధిగమించేందుకు సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు పవన్. దీని కోసం గ్రామ కమిటీలు వేయాలని నిర్ణయించారు. నేతతో కార్యకర్త అనే పేరుతో కమిటీలు - మిగతా3లో



## పదేళ్లుగా ఈసీ 'ఓటు చోరులను' కాపాడుతూ వస్తోంది

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టింది
- అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారు.
- ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోంది



## బిహార్‌లో అంతర్గత కలహాలపై భాజపా దృష్టి

- ఆ తర్వాతే సీట్ల సర్దుబాట్లు..!
- "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు
- గతంలో ఉన్నా.. ఎన్నికల ముందు అవి సర్దుకునేవి.
- కార్యకర్తలు, మద్దతుదారులు.. ఓటర్లకు తాము అంతా కలిసి ఉన్నట్లు చూపించాలని హితవు





## 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

- వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టనష్టాలను తెలుసుకుంటారు
- వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు
- పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు

## భూ సమీకరణతో


# రైతులకు లాభం



- అమరావతిపై దుష్ప్రచారం..
- జగన్ అండ్‌కోకు నారాయణ స్ట్రాంగ్ వార్నింగ్
- అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు
- అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించింది

**అమరావతి**

అమరావతి మునిగిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అతని అనుచరులు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారని హెచ్చరించారు. అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించిందని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. ఆదివారం అమరావతిలో - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

- 800 డ్రోన్‌లు, క్షిపణులతో ఎటాక్
- యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి
- అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది
- ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇహ్నాత్ ఈ దాడులను ధ్రువీకరించారు

# ఇదేనా పాలనంటే?

- చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్
- పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారు
- మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరం
- ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించింది
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలి
- "దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం.



**విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరమంటూ బొత్స దుయ్యబట్టారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారని.. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందంటూ బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. - మిగతా3లో

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా



- పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి
- పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమొక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది.

# ఇదేనా పాలనంటే?

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ కాలేజీలప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని బొత్స అన్నారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ భయపడదు. కూటమి పాలనలో పంటల సాగు తగ్గిపోయింది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎప్పుడూ యూరియా సమస్య రాలేదు. కూటమి పాలనలో యూరియా కోసం రైతులు అవస్థలుపడుతున్నారు" అని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

"దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యం ఉండాలని ఆరోగ్యశ్రీ తీసుకొచ్చిన మహానుభావుడు వైఎస్సార్.. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు.

..చంద్రబాబు ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు. నిధులు విడుదల చేయకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేద వాడికి వైద్యం అందడం లేదు. రూ. 2 లక్షల కోట్లు అప్పు చేశారు. అందులో రూ. 6 వేల కోట్లు ప్రజా ఆరోగ్యానికి వెచ్చించలేరా?. యూరియా సమస్య కోసం మాట్లాడుతుంటే చంద్రబాబు బెదిరిస్తున్నారు. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. యూరియా సమస్య ఎందుకు వచ్చిందని సీఎం ఆలోచన చేయాలి. అది మానేసి తిరిగి అడిగిన వారిపై



చర్యలు తీసుంటారట. ఎవరి మీద చర్యలు తీసుకుంటావ్?

..మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. యూరియా కోసం లైన్‌లో నిలబడితే బఫే భోజనంతో పోల్చుతున్నారు. మీ మాటలు ప్రజలు గమనిస్తున్నారు. యూరియా సమస్యకు పరిష్కారం చూపించండి. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే నెల రోజులుగా సమస్య చూస్తున్నాం. యూరియా వినియోగం, డిమాండ్, అందుబాటులో ఉన్న లెక్కలపై స్పష్టత ఇవ్వండి. రైతులకు భరోసా ఇవ్వండి. అది మానేసి ఎదురుదాడి చేయడం ఏంటి..?

..అడిగితే జైల్లో పెడతాం అంటున్నారు.. రేపనే రోజు ఉండదా..?. తప్పు చేసిన వారిని క్షమించాల్సిన పనిలేదు. రుషికొండ భవనాల్లో నిజంగా పెచ్చులు ఊడిపోతే కాంట్రాక్టర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. రుషికొండ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఎవరు ఇచ్చారు?. సంపద సృష్టి అంటే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమా..?. ఏ కాలేజీ ఎవరికీ ఇవ్వాలని అనుకున్నారో పేర్లతో సహా త్వరలో చెప్తా. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..?. ఏపీలో కూడా బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వమే కదా ఇక్కడి ప్రజలు ఏం పాపం చేశారు. ఎందుకు యూరియా అందుబాటులో లేదు..

..స్టీల్ ప్లాంట్‌పై ప్రభుత్వం నిర్వాకం వలన పోరాటం తప్పడం లేదు. ప్లాంట్ రక్షణ కోసం గత్యంతరం లేక ప్రజా సంఘాలతో పోరాటం చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధాని, లేదా ఉక్కు మంత్రితో చెప్పించండి. మీకు జై కొడతాం.. పార్లమెంట్‌లో అయినా చెప్పించండి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరి సమస్య. ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశం పెట్టారు.. నేను వెళ్తున్నా.. టీడీపీ వాళ్ళు అక్కడికి వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలి. ప్రభుత్వ నియంత నిర్ణయాలపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా" అని బొత్స చెప్పారు.

### అశోక్ గజపతి వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ..

రుషికొండ భవనాలపై అశోక్ గజపతి వ్యాఖ్యలకు బొత్స కౌంటర్ ఇస్తూ.. రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్ చేయాలని అన్నారంటే.. అశోక్ గజపతి రాజు మానసిక పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. అలాంటి వాళ్లను మెంటల్ హాస్పటల్ లో పెట్టాలన్న బొత్స.. ఆయనకు అహంకారం పుట్టుకతో వచ్చిందన్నారు.

## గ్రహణ గండాలకు అతీతం ఈ దివ్య క్షేత్రం..

# గ్రహణ సమయంలోనే ప్రత్యేక పూజలు..!

ఆ ఆలయం గ్రహణ గండాలకు అతీతం. దోష నివారణలో భక్తుల ఆదరణ పొందిన క్షేత్రం. గ్రహణ కాల సమయంలో గ్రహణ శాంతి అభిషేకాలు జరిగే ఆలయం. రాహు కేతు సర్ప దోష నివారణ క్షేత్రంగా విరాజుల్లుతున్న ఆలయం. గ్రహణ కాలంలో భక్తులకు స్వామి వారి దర్శనం అందుబాటులో ఉండటం ఇక్కడ ప్రత్యేకం. గ్రహణాల సమయంలో అన్ని ఆలయాలు మూసివేయడం సర్వసాధారణం. ఈ ఆలయం గ్రహణ గండాలకు అతీతం.. శ్రీకాళహస్తి క్షేత్రం.. తిరుపతి జిల్లాలోని ఈ ఆలయం ప్రపంచవ్యాప్త ప్రసిద్ధి చెందిన ఆలయంగా మారింది. గ్రహణకాల సమయంలో అన్ని ఆలయాలు మూత వేయడం సర్వసాధారణమే. అయితే గ్రహణ గండాలకు అతీత క్షేత్రంగా ఉన్న ఆలయంలో స్వయంభుగా వెలిసిన శ్రీకాళహస్తీశ్వరుడి మహాలింగం 9 గ్రహాలు 27 నక్షత్రాలతో అలంకార కవచం ఉండడం ప్రత్యేకం. రాహు-కేతు, సర్ప దోష నివారణ క్షేత్రంలో అమ్మవారి నడుముకు నాగాభరణం అలంకారంగా ఉండడంతో దోష నివారణ క్షేత్రంగా భక్తులను ఆకట్టుకుంటోంది. స్వయంభుగా వెలిసిన వాయు లింగేశ్వరుడి ఆలయం గ్రహణ కాలంలో మూతపడని ఆలయంగా ప్రసిద్ధి చెందింది. గ్రహణ కాల సమయంలో అన్ని ఆలయాలకు భిన్నంగా తెరిచి ఉండడం, ప్రత్యేకంగా గ్రహణ శాంతి పూజలు చేయడం ఇక్కడ అనవాయితీగా వస్తోంది. ఇక రాహు, కేతువుల ఆటలు ఈ క్షేత్రంలో సాగవన్న విషయాన్ని ఆలయ చరిత్ర చెబుతోంది. శిల్ప కళతో చారిత్రక ఆలయంగా కూడా ప్రసిద్ధి చెందిన శ్రీజ్ఞాన ప్రసూనాంబిక కాళహస్తీశ్వరుడు ఆలయంలో దాదాపు 5 దశాబ్దాల క్రితం రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందింది. ఇక్కడి ఆలయం ప్రాభవం.. పురాణ సహేతుకంగా ఎన్నో నామాలున్నా రాహు, కేతు సర్పదోష నివారణ క్షేత్రంగా ప్రసిద్ధి పొందుతోంది. గతంలో



రోజు వారి దీపాలు వెలిగించేందుకు కష్టాలున్న పరిస్థితుల్లో ఈ పూజలతో రాష్ట్ర దేవా దాయ శాఖ పరిధిలోని 11 ప్రముఖ ఆలయాల్లో ముందు వరుసలో స్థానం సంపాదించింది. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా రూ.500, రూ. 750, రూ.1500, రూ.2500, రూ.5 వేల టికెట్లతో పూజలు అందుబాటులోకి తెచ్చిన దేవస్థానం ప్రస్తుతం ఏటా రూ. 200 కోట్ల మేర ఆదాయం వస్తుందంటే అందులో ప్రధాన భూమిక రాహు, కేతు పూజలదే. పూజా మండపంలో రాహు, కేతు సర్ప రూపాలు, మహాలింగం ముందు తొమ్మిది గ్రహాలు, 27 నక్షత్రాలతో అలంకార కవచం ఏర్పాటు చేయడం, అమ్మవారి నడుముకు నాగాభరణం అలంకారంగా ఉండటంతో శ్రీకాళహస్తి క్షేత్రం సర్పదోష నివారణలకు ప్రముఖ క్షేత్రంగా పేరు సంపాదించింది. జాతక చక్రంలో ఈ రెండు గ్రహాల కారణంగా అనేక సమస్యలు తలెత్తుతుండగా గ్రహస్థితి మెరుగు పడేందుకు వీలుగా ఇక్కడ నిర్వహించే పూజలకు విశేష ఆదరణ పెరుగు తోంది. ఏటా దాదాపు పది లక్షలకు పైగా రాహు కేతు పూజలు జరుగుతుండటం మరో విశేషం. దోష నివారణ పూజలకు విదేశీ ఆదరణ కూడా లభిస్తుండగా అన్ని ఆలయాలు గ్రహణకాల సమయానికి ఆరు గంటల ముందే మూసి వస్తుండగా చంద్రగ్రహణం రోజున శ్రీకాళహస్తి ఆలయం మాత్రం యధావిధిగా భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తోంది.

## పదోతేదీ వరకూ తాడిపత్రి రాకండి..

# ఆరోజు బాబుగారొస్తున్నారు

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రావడానికి సుప్రీంకోర్టు అనుమతించి.. భద్రతా కల్పించాలని పోలీసులను ఆదేశించినా పోలీసులు మాత్రం ఇంకా తెలుగుదేశం ప్రభుత్వానికి అనుకూలంగానే మాట్లాడుతున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు.. స్థానిక ఎమ్మెల్యే జేసీ ప్రభాకరరెడ్డి ఎన్ని అడ్డంకులు కల్పించినా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన పంతం వీడక సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడి తన హక్కులు సాధించుకున్నారు.. ఎలాగైనా సరే భీష్మించుకుని తాడిపత్రిలో అడుగుపెట్టారు.. అయితే ఇప్పుడు మళ్ళీ పోలీసులు కొత్త రాగం తీస్తున్నారు. వాస్తవానికి గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన తాడిపత్రిలో అడుగిడేందుకు ఆయనకు దాదాపు 15 నెలల సమయం పట్టింది.. పెద్దారెడ్డి తాడిపత్రి ఎలా వస్తాడో. ఎలా తిరిగివెళ్లాడో చూస్తాను అంటూ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన హెచ్చరికలు ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు రేపగా ఆయన్ను తాడిపత్రి రావద్దని పోలీసులు కూడా సూచించారు. దీనిమీద అయన హైకోర్టుకు వెళ్లారు.. అక్కడ ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లే వచ్చి మళ్ళీ అడ్డంకులు వచ్చాయి. దీంతో అయన సుప్రీం కోర్టుకు వెళ్లారు. అక్కడ ఆయనకు పూర్తి సానుకూలమైన తీర్పు వచ్చింది.

అయన సొంత నియోజకవర్గానికి వెళ్ళడానికి ఎవరు అడ్డంకి.. వెళ్లనీయండి.. కాకుంటే ఆయనకు భారీ భద్రతా కల్పిస్తూ పోలీసుల సమక్షంలో ఆ పర్యటన జరగాలి.. ఆ భద్రతకు అయ్యే ఖర్చు మొత్తం పెద్దారెడ్డి భరించాలి అని కోర్టు చెప్పింది.. దీంతో ఇక పోలీసులు.. ఏపీ ప్రభుత్వం కూడా అయన రాకను అడ్డుకోలేని పరిస్థితి వచ్చింది. దీంతో అయన



సెప్టెంబర్ ఆరున తాడిపత్రి వెళ్లారు.. దీనికి భారీ భద్రత కల్పించారు.. అయితే అంతలోనే మళ్ళీ పోలీసులు ఆయన్ను నియంత్రిస్తున్నారు.. మీరు పదోతేదీన ఇక్కడ ఉక్కడ ఉండకూడదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్నారు కాబట్టి.. మేమంతా అయన భద్రతా చర్యల్లో ఉంటాం.. మీకు సరైన భద్రత కల్పించలేం.. మళ్ళీ జరగరానిది జరిగితే మీకు మాకు కూడా ఇబ్బంది.. ఎందుకొచ్చిన గొడవ.. ఆ తరువాత మీరు రావచ్చు.. ఇప్పుడైతే మీ సొంత ఊరు వెళ్లిపోండి.. తరువాత వద్దురుగాని అని చెబుతున్నారు.. చంద్రబాబు పర్యటన సమయంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు.. పెద్దారెడ్డి అనుచరులు ఏమైనా హడావుడి చేస్తే ప్రభుత్వానికి చికాకు కదా జాగ్రత్తతో ఇలా చెబుతున్నారని తెలుస్తోంది.. చంద్రబాబు భద్రతకు మూణ్ణాలుగు జిల్లాల నుంచి పోలీసులను రప్పించే ప్రభుత్వం పెద్దారెడ్డికి మాత్రమే రక్షణ కల్పించలేకపోవడం చేతగాని రాజకీయం అని అయన అభిమానులు అంటున్నారు.

## భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ -1,టైప్ 2 ఇళ్లను పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్డీయే ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభమని ఉద్ఘాటించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్-డీ అధికారుల కోసం మొత్తం 14 టవర్స్‌లో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి నారాయణ. టైప్ -1లో 384 ఇళ్లు, టైప్ - 2లో 336 ఇళ్లు, గ్రూప్ - డీ అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీలోగా అన్ని టవర్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఫిబ్రవరి ఒకటో తేదీకి నిర్మాణాలను పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని వెల్లడించారు. మొత్తం 4400 ఇళ్లలో 3750 ఇళ్లను వచ్చే మార్చి నాటికి అధికారులకు, ఉద్యోగులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ట్రంక్ రోడ్లను ఏడాదిలో, లే అవుట్ రోడ్లను రెండున్నరేళ్లలో, ఐకానిక్ టవర్లను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలి

-మొదటిపేజీ తరువాయి

మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని నారా లోకేశ్ కోరగా.. పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ అంగీకారం తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

వేయబోతున్నారు.

కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటు

కొత్త, పాత నేతలతో ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి. గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీల ఎంపిక బాధ్యతను నలుగురికి పార్టీ అప్పగించింది. అందులో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఒకరు. పిఠాపురం అభివృద్ధితో పాటు కూటమి బలోపేతం కోసమే ఈ కమిటీ అని..పేర్కొంటున్నారు నాయకులు.. అధికారులు.. నాయకుల తీరు తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నట్లు జనసేన నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో నాయకులు, అధికారుల ప్రవర్తనను తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నారు జనసేన అధినేత పవన్. ఈ కమిటీలను స్వయంగా పవనే మానిటరింగ్ చేస్తారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన వైవీ సుబ్బారెడ్డి



**ఢిల్లీ:** ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యరథి సీపీ రాధాకృష్ణన్‌ను వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి కలిశారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 7వ తేదీ) సీపీ రాధాకృష్ణన్‌తో వైబీ సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానం మేరకు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను కలిశారు సుబ్బారెడ్డి. తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 11 మంది వైఎస్సార్‌సీపీ ఎంపీలు అనుకూలంగా ఓటేస్తున్నట్లు రాధాకృష్ణన్‌కు సుబ్బారెడ్డి వెల్లడించారు. తనకు మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు రాధాకృష్ణన్. రాజ్యాంగ పదవులను ఏకగ్రీవం చేయాలన్నది వైయస్ జగన్ అభిమతమని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి సంఖ్యా బలం లేకున్నా పోటీ చేస్తున్నారని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలో భాగంగా రేపు(సోమవారం, సెప్టెంబర్ 8వ తేదీ) ఒంటి గంటకు సుబ్బారెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రం సమీపంలో తబ్లిక్ ఇస్తేమా కార్యక్రమం.. హిందూ సంఘాల తీవ్ర అభ్యంతరం..!



తిరుపతిలోని అగరాల దగ్గర సెప్టెంబర్ 13,14 తేదీల్లో తబ్లిక్ ఇస్తేమా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు నిర్వాహకులు. అయితే ఈ కార్యక్రమంపై హిందూ సంఘాల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి వంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వవద్దంటున్నాయి హిందూ సంఘాలు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా ఏర్పాట్లు జరుగుతున్నా యంటూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి, హిందూ చైతన్య ఐక్య వేదిక, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వంటి సంస్థలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. హిందువులకు పవిత్రమైన తిరుపతిలో తబ్లిక్ ఇస్తేమా వంటి కార్యక్రమం సరికాదన్నారు.. ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద. త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఇలాంటి సభలకు అనుమతి ఇవ్వడాన్ని హిందూ సంఘాలంతా ఖండిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లోనే నిషేధించిన ఇలాంటి సంస్థల కార్యక్రమాలకు ఏపీలో ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టి సారించి ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంఘాల అభ్యంతరంపై ఏపీ ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి.

# బిహార్‌లో అంతర్గత కలహాలపై భాజపా దృష్టి

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్‌లో భాజపా అంతర్గత పరిస్థితిని చక్కదిద్దడంపై దృష్టి సారించింది. ఆ తర్వాత మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని భావిస్తోంది. దీర్ఘకాలంగా జేడీయూ నేత నీతీశ్ కుమారు సీఎంగా ఉండటంతో.. రాష్ట్రంలో సహజంగా నెలకొన్న వ్యతిరేకత కూడా కమలం పార్టీకి ఇబ్బందిగా మారింది.

గత వారం దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అంతర్గత కుమ్ములాటలు ముగించడానికి ఆయన సూచనలు చేశారు. “పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు నెలకొన్నాయి. గతంలో ఉన్నా.. ఎన్నికల ముందు అవి సర్దుకునేవి. మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ జీవించి ఉన్నప్పుడు ఎన్నికల వేళ ఆయన మాటను అందరూ ఆమోదించేవారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది” ఓ సీనియర్‌నాయకుడు అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు. బిహార్ గత ఎన్నికల్లో భాజపా 80 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఈ సారి తమ సీట్లలో కొన్నింటిని మిత్రపక్షాలతో ఇచ్చిపుచ్చుకోవాలని బావిస్తోంది. ఇక ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వకూడదని భావిస్తోంది. మరోవైపు నేతల ఫిర్యాదులు విన్న అమిత్‌షా పార్టీ, కూటమిలో ఐక్యత ఉండాలన్నారు. కార్యకర్తలు, మద్దతుదారులు.. ఓటర్లకు తాము అంతా కలిసి ఉన్నట్లు చూపించాలని హితవు పలికారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం బ్లూ ప్రింట్‌ను అమిత్ షా నేతలకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బూత్



స్థాయిలో ఎన్డీయేను బలోపేతం చేయాలని చెప్పారు. ప్రతి పంచాయతీ నాయకుడు కనీసం 50 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలని.. భవిష్యత్తులో ఏమి చేస్తారో వెల్లడించాలని చెప్పారు.

ఆరు రాష్ట్రాలకు చెందిన పార్టీ ఇన్‌ఛార్జ్‌లు బిహార్‌లోనే ఉంటూ వ్యూహాలను అమలు చేయనున్నారు. ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గుజరాత్, తెలంగాణ, మహారాష్ట్ర, మణిపుర్ నుంచి వీరు రానున్నారు. అలానే ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా నేతలు కూడా 10వ తేదీన బిహార్ చేరుకొని.. రాష్ట్రంలో ప్రజలను కలుస్తారని చెప్పారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర భాజపా ప్రతినిధి ప్రేమ్ రంజన్ వెల్లడించారు.

# 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

**చండీగఢ్:** పంజాబ్‌ను ఇటీవల వరదలు చుట్టుముట్టాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 9న ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌ను సందర్శించి, వరద పరిస్థితిని, సహాయక చర్యలను సమీక్షించనున్నారు. ఈ పర్యటనలో ఆయన వరద బాధితులతో, రైతులతో నేరుగా మాట్లాడతారని బీజేపీ పంజాబ్ యూనిట్ ‘ఎక్స్’ (ట్విట్టర్)లో తెలిపింది.

**ప్రధాని మోదీ గురుదాస్‌పూర్ పర్యటన**

‘ఎక్స్’ పోస్ట్‌లో బీజేపీ.. ‘ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 9న పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు వస్తున్నారు. వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టనష్టాలను తెలుసుకుంటారు. వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు’ అని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా బీజేపీ ప్రభుత్వం పంజాబ్ ప్రజలకు అండగా ఉంటుందని, ఈ క్లిష్ట సమయంలో సహాయాన్ని అందిస్తుందని పోస్ట్‌లో వివరించారు.

**పంజాబ్‌లో వరదలు**

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఇటీవల ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధాని మోదీ పంజాబ్‌తో పాటు జమ్ము కశ్మీర్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లను సందర్శించనున్నారు. పంజాబ్‌లోని 23 జిల్లాల్లో సుమారు 1,650 గ్రామాలు నీటి మునిగాయి. దాదాపు 1.75 లక్షల ఎకరాల వ్యవసాయ భూములు, ముఖ్యంగా వరి పంట దెబ్బతింది. బియాస్, సట్లజ్, రావి, ఘగ్గర్ నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. భాక్రా, పాంగ్, రంజిత్



సాగర్ వంటి ప్రధాన ఆనకట్టల నుంచి నీటిని నియంత్రించి విడుదల చేయడం వల్ల సంక్షోభం మరింత తీవ్రమైంది. గురుదాస్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 1.45 లక్షల మంది ప్రజలు వరదలకు ప్రభావితమయ్యారు. అలాగే అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా జిల్లాలు కూడా ప్రభావితమయ్యాయి. పంజాబ్‌లో ఇప్పటివరకు 37 మంది మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. సైన్యం, వైమానిక దళం, బీఎస్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు సహాయక చర్యలను వేగవంతం చేశాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, సెప్టెంబర్ 7 వరకు అన్ని విద్యా సంస్థలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత కొన్ని రోజులుగా పంజాబ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. రవాణా వ్యవస్థను స్తంభించిపోయింది. గత నెల రోజులుగా సంభవిస్తున్న వరదల కారణంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఆదివారం రాబోయే రెండు రోజులలో పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది

# కరేబియన్ సముద్రంపై యుద్ధమేఘాలు.. వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం..!

ఏడు యుద్ధాలను ఆపినట్లు పదేపదే చెప్పుకొంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఓ కొత్త యుద్ధానికి తెరతీస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న దేశం చుట్టూ ఇవి సమయం కోసం ఎదురు చూస్తూ కాచుకు కూర్చొన్నాయి. దీంతో కరేబియన్ జలాలపై యుద్ధమేఘాలు కమ్ముకొన్నాయి. ఏ క్షణమైనా అమెరికా దళాలు వెనుజువెలాలో చొరబడొచ్చని ప్రచారం జరుగుతోంది. వెనుజువెలా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. తాజాగా ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. ఈ ముఠాలతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన్ను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ప్రకటించింది. ఇటీవలే మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడంలేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవెట్టి వెల్లడించారు. దీంతో అక్కడ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం కూడా ట్రంప్ కార్యవర్గానికి ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం మాదకద్రవ్యాల ముఠాల కోసం యుద్ధం స్థాయిలో అమెరికా (%ఖూూా%) బలగాలను మోహరించింది. మొత్తం ఎనిమిది వార్‌షిప్‌లను అక్కడకు పంపింది. ది ఇవో జిమా యాంఫిబియస్ రెడీగ్రూప్‌లోని యూఎస్‌ఎస్ శాన్ ఆంటోనియో, యూఎస్‌ఎస్ ఇవో జిమా, యూఎస్‌ఎస్ ఫోర్ట్ లాడర్‌డేల్ నౌకలు 4,500 మంది సైనికులతో కరేబియన్ సముద్రంలోకి వెళ్లాయి. 22వ మెరైన్ యూనిట్ కమాండోలు 2,200 మంది వీరిలో ఉన్నారు. ఏవీ-8బీ హారియర్ అటాక్ ఎయిర్ క్రాఫ్ట్, గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్లైన యూఎస్‌ఎస్ జాన్సన్ దున్హమ్, యూఎస్‌ఎస్ గ్రేవ్లీ దక్షిణ కరేబియన్‌లో మోహరించాయి. తూర్పు పసిఫిక్‌లో యూఎస్‌ఎస్ శాంప్సన్ త్వరలో వచ్చి చేరనుంది. ఒక్కో డెస్ట్రాయర్‌లో 90 క్షిపణులు ఉంటాయి. గైడెడ్ మిసైల్



క్రూయిజర్ యూఎస్‌ఎస్ లేక్ ఎరి, మిన్నియాపోలీస్ సెయింట్ పాల్ కూడా వెనుజువెలాపై గురిపెట్టి ఉన్నాయి. శుక్రవారం రాత్రి 10 ఎఫ్-35 ఫైటర్ జెట్‌లను ప్యూర్టోరికోలో మోహరించింది. పెద్ద సంఖ్యలో పీ-8 నిఘా విమానాలను రంగంలోకి దించింది. ఇటీవలే డ్రగ్స్ బోటు అంటూ ఓ పడవను అమెరికా దళాలు ముంచేశాయి. దీంతో 11 మంది మరణించారు. అమెరికా మోహరింపులను మదురో తప్పుపట్టారు. గత 100 ఏళ్లలో తమ దేశం ఎదుర్కొన్న అతిపెద్ద ముప్పుగా దానిని వర్ణించారు. 8 నౌకల్లో 1200 క్షిపణులను తమపై గురిపెట్టారని ఆరోపించారు. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు పనిచేస్తున్నాయన్న ట్రంప్ ఆరోపణలు వాస్తవమే. దళాలకు దొరికినప్పుడు సముద్రంలో పారబోసే కొకైన్ దెబ్బకు అక్కడి షార్క్ చేపల్లో కూడా దాని ఆనవాళ్లుంటున్నాయంటే అక్రమ రవాణ స్థాయిని అర్థం చేసుకోవచ్చు. కానీ, డ్రగ్స్‌ను సముద్రంలో పట్టుకొని.. నిందితులను అరెస్టు చేయడానికి ఇంత భారీ సంఖ్యలో యుద్ధనౌకలు, ఫైటర్‌జెట్‌లు అవసరమా? అన్నదే సందేహాస్పదం. వాస్తవానికి ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు వెనుజువెలాలో ఉన్నట్లు నిర్ధరణ అయింది. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురును గుర్తించారు. ఇవి సౌదీలో నిల్వల కంటే అధికం. ప్రపంచ చమురులో 17శాతానికి సమానం. కానీ, ప్రపంచ చమురు వ్యాపారంలో ఈ దేశం వాటా కేవలం 0.8శాతమే. అమెరికా (%ఖూూా%) అక్కడి ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోలియస్ డె వెనుజువెలా ఎస్‌ఏపై ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అగ్రరాజ్యంతో పాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించాయి.

**ఎప్పటి నుంచో ట్రంప్ కన్ను..**

ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ‘వెనుజువెలాలో చమురు రిజర్వులను అమెరికా స్వాధీనం చేసుకోవాలి’అని అన్నారు. 2017లో ఓ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుజువెలాపై ఎందుకు యుద్ధం చేయడంలేదని ప్రశ్నించారు. “వాళ్ల వద్ద చాలా చమురు ఉంది. భౌగోళికంగా మనకు చాలా దగ్గర” అని వ్యాఖ్యానించారు. గతంలో కూడా మదురో సర్కారును కూల్చేందుకు ట్రంప్ ప్రయత్నించారు. 2023లో ఉత్తరకరోలినా రిపబ్లికన్ పార్టీ సభలో ప్రసంగిస్తూ “నేను గతంలో పదవిని వీడే సమయానికి వెనుజువెలా కుప్పకూలడానికి సిద్ధంగా ఉంది. మేము దానిని ఆక్రమించుకొనే వాళ్లం. దాని చమురు మొత్తాన్ని తీసుకొనే వాళ్లం. ఇప్పుడు దాని నుంచే చమురు కొంటున్నాం” అని పేర్కొన్నారు. ట్రంప్ మనసులో ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉందనడానికి ఇదే నిదర్శనంగా నిలిచింది. అప్పట్లో అమెరికా ఎన్‌ఎస్‌ఏ హెచ్.ఆర్. మెక్‌మాస్టర్ సహా పలువురు మంత్రులు ట్రంప్ ఆలోచనను వ్యతిరేకించారు.

**భారీగా చైనా పెట్టుబడులు..!**

మరోవైపు చైనా మాత్రం అమెరికా ఆంక్షలకు భయపడకుండా వెనుజువెలాలో 212 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం ఉత్పత్తి చేసే చమురులో 90 శాతం బీజింగ్ కొనుగోలు చేస్తోంది. చమురు క్షేత్రాల అభివృద్ధికి 2026లో మరో బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. 2007 నుంచి చమురుకు రుణ ఒప్పందాలు చేసుకొని.. 50 బిలియన్ డాలర్లు ఇచ్చింది. భారత్ ఈ దేశం నుంచి కొన్నేళ్లు చమురు కొన్నా.. ఆంక్షలకు భయపడి బాగా తగ్గించేసింది. అమెరికాతో పోలిస్తే వెనుజువెలా సైన్యం చాలా చిన్నది. 1,23,000 మంది సైనికులు, 8,000 మంది రిజర్విస్టులు, 2,20,000 మంది పౌర సైన్యం ఉంది. అమెరికాతో 80లక్షల మంది పౌరులను సిద్ధం చేస్తానంటూ మదురో ఇటీవలే ప్రకటించారు. కానీ, ఇది సాధ్యమయ్యేపనికాదు. సుఖోయ్-30, 1980ల నాటి ఎఫ్-16, ఇరాన్ డ్రోన్లు ఉన్నాయి.

## పదేళ్లుగా ఈసీ ‘ఓటు చోరులను’ కాపాడుతూ వస్తోంది



**దిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తూ.. కీలక సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలకమైన డేటాను ఇప్పటికీ ఎన్నికల కమిషన్ బయటపెట్టలేదని అన్నారు. మే 2023 కర్ణాటక ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని ఖర్గే పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారన్నారు. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి.. ఓట్ల చోరీ వెనక ఉన్న వారిని ఈసీ సమర్థంగా రక్షించిందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోందన్నారు. అందుకు చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు. నాడు కర్ణాటకలో చేసిన విధంగా ప్రస్తుతం బిహార్‌లోనూ ఓటు చోరీకి పాల్పడడానికి కేంద్రం, ఈసీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. కేంద్రం చేస్తున్న కుట్రలో భాగంగానే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఎన్డీయే ప్రభుత్వం ఓట్ల చోరీ చేసిందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని అన్నారు. త్వరలో ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన ‘ఓటర్ అధికార్ యాత్ర’ దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు.

## బీజేపీ ఎంపీల వర్క్‌షాప్.. ఆసక్తికర సంఘటన

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనుంది. ఆ క్రమంలో భారతీయ జనతా పార్టీ.. తన ఎంపీలతో రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఈ వర్క్ షాష్ ఆదివారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వర్క్ షాప్‌లో ప్రధాని నరేంద్ర మోదీ.. ఇతర సభ్యులతో కలిసి చివరి వరుసలో కూర్చున్నారు. అందుకు సంబంధించిన ఫొటో వైరల్ అవుతోంది. ఈ వర్క్ షాప్ ప్రారంభం కాగానే.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకు వచ్చిన ప్రధాని మోదీని సభ్యులు ప్రశంసలతో ముంచెత్తారు. ఇక తొలి రోజు ఈ వర్క్ షాప్‌లో 2027 నాటికి అభివృద్ధి దిశగా భారత్.., సోషల్ మీడియాను ఎంపీలు సమర్థవంతంగా వినియోగించడం.. ఈ రెండు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. అలాగే వ్యవసాయం, రక్షణ, ఇంధనం, విద్య, రైల్వేలు తదితర కమిటీలతో ఈ ఎంపీలు సమావేశం కానున్నారు. ఇక రెండో రోజు సోమవారం.. అంటే సెప్టెంబర్ 8వ తేదీన జరిగే వర్క్ షాప్‌లో ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎంపీలకు శిక్షణ అంశంపై ప్రధానంగా చర్చించనున్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఈ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక తేదీని ఖరారు చేసింది. దాంతో ఎన్డీయే నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసింది. ఇక ప్రతిపక్షం ఇండియా కూటమిలోని పార్టీలు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ ఇద్దరు అభ్యర్థులు దక్షిణ భారతదేశానికి చెందిన వారే కావడం గమనార్హం. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడు, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వారు. అయితే ఈ ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ విజయం సాధిస్తారంటూ ఇప్పటికే ఒక చర్చ అయితే బలంగా సాగుతోంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీల సంఖ్య అధికంగా ఉండడమే అందుకు కారణం. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జరిగే ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ కాలేజీలోని మొత్తం 786 సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది. గతేడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన షిగెరు ఇషిబా.. అక్టోబర్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ జులైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార సంకీర్ణ ప్రభుత్వం మెజార్టీని సాధించలేకపోయింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది.

ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా (%హాష్ట్రఅస్త్రవతీబ ×ంష్ట్రఅఝ%).. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి



ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 800కుపైగా డ్రోన్‌లు క్షిపణులను ప్రయోగించింది. యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు. ప్రత్యర్థి దేశం 13 క్షిపణులను ప్రయోగించిందన్నారు. 747 డ్రోన్‌లు, నాలుగు క్షిపణులను నేలకూల్చినట్లు తెలిపారు. 54 డ్రోన్‌లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశవ్యాప్తంగా 37 ప్రాంతాలను తాకినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఒక చిన్నారి సహా ముగ్గురు మృతిచెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. రష్యా దాడుల్లో కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసమైంది. అందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలు ఉన్నాయి. శత్రుదేశం దాడిలో తొలిసారి ఓ ప్రభుత్వ భవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ ప్రధాని యూలియా స్విరిడెన్కో తెలిపారు. ‘భవనాన్ని పునర్నిర్మించుకోవచ్చు కానీ ప్రాణాలను తిరిగి తీసుకురాలేం కదా’ అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాలని స్విరిడెన్కో పిలుపునిచ్చారు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. రాజకీయ సంకల్పంతో క్రెమ్లిన్ దుశ్చర్యలను అడ్డుకోవచ్చున్నారు. మరోవైపు కీవ్ సైతం రష్యాకు చెందిన ద్రుజ్బాబా చమురు పైప్‌లైన్‌పై ప్రతీకార దాడులు చేసింది.

## సంపాదకీయం

# చైనా కండబల ప్రదర్శన

రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? పరేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%-%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం%-%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామా లన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

# పరోక్ష పన్నుల ప్రత్యక్ష బాదుడు




ఓ ఎలుక తొలుత కన్యగా మారి, వివిధ పరిణామాల తర్వాత మళ్లీ తన అసలు రూపాన్ని సంతరించుకొని సంతోషపడిన కథను మనందరం విన్నాం. ఆ కథేమిటంటే, ఓ ఎలుక కన్యగా మారుతుంది. ఆ కన్యను పెంచిన ఫాదర్ ఆమెకు వివాహం చేయాలనుకున్నాడు. అందుకు తగిన వరుడి కోసం వెతికాడు. తొలుత సూర్యుడు అత్యంత శక్తివంతమైన, యోగ్యుడైన వ్యక్తిగా భావించాడు. కానీ, సూర్యుడిని మేఘాలు కమ్మేయడం చూసిన ఆ ఫాదర్ తన మనసు మార్చుకున్నాడు. ఆ మేఘాలను గాలి ఎగరేసుకుపోయింది. దీంతో గాలికి మేఘాల కంటే ఎక్కువ శక్తి ఉందని ఆయన అనుకున్నాడు. కానీ, గాలిని పర్వతం అడ్డుకున్నది. అయితే, లోపలికి దూసుకెళ్లి మరీ కొండను తొలుస్తున్న ఎలుక శక్తి ముందు ఆ పర్వతం నిలవలేకపోయింది. ఇది చూసిన ఆ ఫాదర్ కన్యను మళ్లీ ఎలుకగా మార్చేశాడు. చివరికి ఓ ధైర్యవంతుడైన ఎలుకకు ఇచ్చి వివాహం చేశాడు. మన దేశంలో అమలవుతున్న వస్తు, సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్- జీఎస్టీ) వ్యవహారం కూడా అచ్చం ఇలాంటిదే. ఆరు శ్లాబ్‌ల జీఎస్టీని రెండు శ్లాబ్‌లుగా ఆకర్షణీయంగా మారుస్తామని ప్రధాని ఇటీవల వాగ్దానం చేశారు. కానీ, తాజాగా జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకొచ్చిన సంస్కరణలు జీఎస్టీని కఠినమైన ఐదు శ్లాబ్‌లుగా మార్చేశాయి. 0 శాతం, 3 శాతం (బంగారంపై), 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. 28 శాతం శ్లాబ్‌ను 40 శాతం శ్లాబ్‌తో భర్తీ చేశారు. అయితే 12 శాతం శ్లాబ్‌ను తొలగించడంతో ఎలుక మళ్లీ తోకలేని ఎలుకగా మారిపోయింది. తాజా జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేపట్టిన మదింపు అనేక వస్తువులు, సేవలపై రేట్ల తగ్గింపును పరిగణనలోకి తీసుకున్నదా? అనే అనుమానం కలుగకమానదు. ఇందులో తగ్గింపులతో పాటు కొన్నింటిపై జీఎస్టీ పెంపుదల కూడా ఉంది. ముఖ్యంగా, జీఎస్టీ పెరుగుదల మూలంగా ఇంధన ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంది.బొగ్గుపై ప్రస్తుతమున్న 5 శాతం స్థానంలో ఇకపై 18 శాతం పన్ను విధిస్తారు. ప్రస్తుతం బొగ్గుపై 5 శాతం జీఎస్టీతో పాటు టన్నుకు రూ.400 లెవీ కూడా ఉన్నమాట వాస్తవమే. కానీ, ఈ లెవీని ఈ సంవత్సరంలో ఏదో ఒక సమయంలో ఎత్తివేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఎందుకంటే రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని భర్తీ చేయడానికి తీసుకున్న అన్ని రుణాల చెల్లింపులు త్వరలో పూర్తవుతాయి. తద్వారా ఈ లెవీని ఎత్తివేసే అవకాశం ఉంది. కానీ, విద్యుత్తు ఉత్పత్తికి ఆధారమైన బొగ్గుపై తాజాగా పెంచిన 13 శాతం జీఎస్టీ మాత్రం అలాగే ఉండిపోతుంది. అంతేకాదు, ఇది విద్యుత్తుతో పాటు అన్ని రకాల వ్యయాలను పెంచుతుంది. విద్యుత్తును మొదటినుంచీ జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదు. కాబట్టి, దానిపై ఎలక్ట్రిసిటీ డ్యూటీ వేస్తారు. దానిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు. అందువల్ల బొగ్గు ధరపై పడుతున్న ఈ అదనపు ఖర్చు విద్యుత్తు ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. తద్వారా ఇది దేశంలోని పరిశ్రమలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులపై అదనపు భారం మోపుతుంది. తాజా జీఎస్టీ సంస్కరణలో తీసుకున్న నిర్ణయం మేరకు పెట్రోలియం ఉత్పత్తుల వ్యయం కూడా పెరగనున్నది. ఎందుకంటే ముడిచమురు, శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను పైప్‌లైన్ ద్వారా రవాణా చేసే సేవపై ప్రస్తుతమున్న జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. చమురు క్షేత్రాల అన్వేషణ, అభివృద్ధి, చమురు ఉత్పత్తికి సంబంధించిన జాబ్ వర్క్‌లపై కూడా జీఎస్టీ పెంచారు. ఈ కారణంగా పెట్రోలియం ధరలూ పెరుగుతాయి.తాజా సమావేశంలోనూ పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. కాబట్టి, ఈ అదనపు వ్యయాల భారం పూర్తిగా చమురు మార్కెటింగ్ కంపెనీలపైనే పడుతుంది. ప్రపంచ మార్కెట్‌లో ముడిచమురు ధరల్లో మార్పులతో సంబంధం లేని ధరల నిర్ణయ విధానాన్ని ఈ కంపెనీలు కలిగి ఉన్నాయి. కాబట్టి పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయి. జీఎస్టీ పెంపును నిందించకుండా, ఈ భారాన్ని వినియోగదారులు మోయాల్సి ఉంటుంది. వినియోగదారుల కళ్లకు స్పష్టంగా కనిపించే వస్తువులపై జీఎస్టీని తగ్గించి, వినియోగదారుడికి నేరుగా సంబంధం లేని వస్తువులపై జీఎస్టీని పెంచారు. తద్వారా పరోక్ష పన్నులు మరింత పరోక్షంగా మారాయి. వస్త్ర, ఎరువుల రంగాలపై ఉన్న సుంకాలను తొలగించడం స్వాగతించదగినదే. కానీ, ప్రభుత్వం వాటికి బదులుగా కొత్త ఆదాయ మార్గాలను సృష్టించుకున్నది. పాల ఉత్పత్తుల నుంచి పెన్సిల్ తయారీ వరకు అనేక రంగాలకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చింది. కానీ, వీటి ఇన్‌పుట్‌లపై జీఎస్టీ విధిస్తారు. వివిధ రకాల కలపపై సుంకం తగ్గించినప్పటికీ, ఇంకా 5 శాతం జీఎస్టీ కొనసాగుతున్నది. పెన్సిల్‌పై సుంకం సున్నా. కానీ, దీనివల్ల తయారీదారుడు ఇన్‌పుట్‌లపై చెల్లించిన పన్నులను పూర్తి ఉత్పత్తిపై చెల్లించిన పన్నుతో సరిచేయడానికి అవకాశం లేదు. లగ్జరీ, ప్రీమియం వస్తువులను సరిగ్గా నిర్వచించలేక, వాటి మధ్య వ్యత్యాసాన్ని స్పష్టం చేసే చక్కటి అవకాశాన్ని జీఎస్టీ కౌన్సిల్ కోల్పోయింది. ఇప్పుడు ఈ రెండు వర్గాలను ఒకే గాటన కట్టడంతో రెండింటిపై 40 శాతం పన్ను విధిస్తారు. ఉన్నతవర్గాల ప్రత్యేక ఆసక్తి, ఆకర్షణ కారణంగా ధర పెరిగినప్పుడు డిమాండ్ పెరిగే వస్తువులుగా లగ్జరీ వస్తువులను సరిగ్గా నిర్వచించాల్సింది. డెలివరీ సేవలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచడం, జీఎస్టీ పరిమితి కంటే తక్కువ లావాదేవీలు కలిగిన స్విగ్గీ వంటి డెలివరీ సంస్థలపై రివర్స్ చార్జి విధించడం ద్వారా జీఎస్టీ కౌన్సిల్ ఈ-కామర్స్ రంగంపై పన్ను భారాన్ని మరింతగా మోపింది. ప్రజలు విస్తృతంగా వినియోగించే వస్తువులపై పన్ను తగ్గింపు నిజంగా స్వాగతించదగినదే. కానీ, ఇది అన్ని రంగాలపై ఇంధన ఖర్చుల భారాన్ని మోపడం ద్వారా, ప్రీమియం వస్తువులను లగ్జరీ వస్తువులతో కలపడం ద్వారా, చాలా మందికి వాటిని అందుబాటులో లేకుండా చేయడం సాధ్యపడింది. చాలా మంది భారతీయులు తమ ఖర్చులను తగ్గించి, పోగు చేసిన పొదుపులో ఎక్కువ భాగాన్ని మరొక దానిపై వినియోగిస్తూ జీవిస్తుంటారు. కొన్ని వస్తువులపై కొంత డబ్బు ఆదా చేస్తే, అది మరొక వస్తువుపై ఖర్చు అవుతుంది. ఇలా ప్రీమియం వస్తువులతోపాటు అన్ని రకాల వస్తువుల వినియోగం పెరుగుతుంది. దేనిపై ఖర్చు చేసినా, చివరికి ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఆదాయం వెళ్తుంది. అందువల్ల, గణనీయమైన ఆదాయ నష్టం జరిగే అవకాశాలు చాలా తక్కువనే చెప్పాలి. ఈ నేపథ్యంలో జీఎస్టీ విధానంలో చేయాల్సిన అతిపెద్ద సంస్కరణ ఏమిటంటే, ఆర్బీఐ డిజిటల్ కరెన్సీ ఈ-రూపీ ద్వారా జీఎస్టీ చెల్లింపులను తప్పనిసరి చేయడం. ఇది అన్ని చెల్లింపులను పారదర్శకంగా మారుస్తుంది. తద్వారా అన్నింటిపై నిఘా వేసేందుకు ఆస్కారం ఉంటుంది. అన్ని రకాల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మోసాలకు ఇది ముగింపు పలుకుతుంది. అంతేకాదు, వస్తువుల రవాణా సమయంలో ఈ-వే బిల్లుల అవసరం లేకుండా చేస్తుంది. జీఎస్టీని సంస్కరించడానికి ఇదే చివరి అవకాశం కాదు. తదుపరి సమావేశంలో అయినా జీఎస్టీ కౌన్సిల్ మెరుగ్గా పనిచేయాలి.

# తగ్గుతున్న బంజారాల ప్రాతినిధ్యం



తెలంగాణలో 31.78 లక్షల మంది (9.08 శాతం) గిరిజనులున్నారు. మొత్తం గిరిజనుల్లో బంజారాలు 20.44 లక్షల మంది (64.32 శాతం) ఉంటారు. 2008లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన తర్వాత తెలంగాణలో ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు లోక్‌సభ స్థానాలు ఒకటి నుంచి రెండుకు, శాసనసభ స్థానాలు ఏడు నుంచి 12కి పెరిగాయి. దీంతో గిరిజనులకు రాజకీయంగా అవకాశాలు పెరిగాయి. అయితే, రాష్ట్రంలో 32 గిరిజన ఉప కులాలు ఉన్నప్పటికీ, బంజారాలు, ఆదివాసీలు మాత్రమే రాజకీయంగా ప్రభావం చూపుతున్నారు. గిరిజనులు ఎక్కువగా ఆదిలాబాద్, కుమ్రంభీం- ఆసిఫాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, వరంగల్ రూరల్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో నివసిస్తున్నారు. గిరిజనుల అక్షరాస్యత శాతం 49.5 శాతం. అయితే, 1961లో కేవలం 7.64 శాతంగా ఉన్నటువంటి అక్షరాస్యత శాతం ప్రస్తుతం 49.5 శాతానికి పెరగడం శుభపరిణామం. అయితే, ఇంకా అక్షరాస్యత శాతం పెరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే గిరిజనులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో ఆదిలాబాద్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలు, అలాగే ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, వైరా, అశ్వారావుపేట, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ అయ్యాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు శాసనసభకు మూడుసార్లు ఎన్నికలు జరుగగా ఇందులో 2014, 2018లలో బీఆర్ఎస్ అధికారం చేపట్టగా, 2023లో అనూహ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గత మూడు లోకసభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోకసభ స్థానంలో బంజారాలు గెలుపొందితే, అదిలాబాద్ లోకసభ స్థానంలో ఆదివాసీ నేతలు గెలుపొందుతూ వస్తున్నారు. మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు శాసనసభ నియోజకవర్గాలకు గాను నర్సంపేట మినహా డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్‌డ్. ఈ ఆరు స్థానాలలో 2014, 2018లలో మూడు స్థానాలు ఆదివాసీలు, మూడు స్థానాలను బంజారాలు గెలుపొందారు. 2023లో నాలుగు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు, రెండు స్థానాల్లో బంజారాలు గెలిచారు. అయినా 2024 లోకసభ ఎన్నికల్లో మాత్రం బంజారా నేత ఎంపీగా విజయం సాధించారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ 2014, 2019, 2024లలో మహబూబాబాద్ లోకసభ స్థానం నుంచి బంజారాలనే బరిలో నిలిపాయి. ఆదిలాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని మొత్తం ఏడు శాసనసభ స్థానాల్లో సిర్పూర్, ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్ జనరల్ నియోజకవర్గాలు కాగాబీ ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాలు మాత్రమే షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు. ఈ మూడు నియోజకవర్గాల్లో 2014, 2018లలో ఒక స్థానాన్ని కోయ, రెండు స్థానాలను బంజారా నేతలు కైవసం చేసుకున్నారు. అయితే, 2023లో రెండు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు గెలవగా, ఒక స్థానంలో బంజారా నేత గెలిచారు. ఇక్కడ ప్రధాన పార్టీలు 2014, 2019, 2024 లోకసభ ఎన్నికల్లో బంజారాలకు టికెట్ కేటాయించినప్పటికీ, ఆదివాసీ నేతలే విజయం సాధించారు. తెలంగాణలో గత మూడు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలలో షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన శాసనసభ నియోజకవర్గాలలో గెలిచిన అభ్యర్థులను ఉపకులాల వారీగా పరిశీలిస్తే, బంజారాలు, ఆదివాసీలు ఏయే నియోజకవర్గాల్లో ప్రభావం చూపుతున్నారో మనకు అర్థమవుతుంది. స్వరాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, వైరా నియోజకవర్గాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బంజారా కులానికి చెందినవారు ఎక్కువ సీట్లు గెలుపొందగా, ఇదే సామాజికవర్గానికి చెందిన అజ్మీరా చందూలాల్ మంత్రివర్గంలో స్థానం పొందారు. అలాగే 2018లో జరిగిన రెండవ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ములుగు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఏడు నియోజకవర్గాల్లో అనగా ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ఇల్లందు, వైరాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. బంజారా సామాజికవర్గానికి చెందిన సత్యవతి రాథోడ్‌కు మంత్రివర్గంలో చోటు దక్కింది. ఆదివాసీ నేత రేగా కాంతారావుకు ప్రభుత్వ విప్‌గా అవకాశం దక్కింది. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ఖానాపూర్, ములుగు, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీలు గెలువగా, ఐదు నియోజకవర్గాల్లో అనగా బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, వైరాలో బంజారా అభ్యర్థులు గెలిచారు. ఈ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, అదే సామాజికవర్గానికి చెందిన ధనసరి అనసూయకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. బంజారా నేత జాటోత్ రాంచందర్ నాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి రెండు శాసనసభ ఎన్నికల్లో బంజారాలు ఎక్కువ స్థానాల్లో గెలుచుకోగా, మూడవ శాసనసభ ఎన్నికల్లో ఆదివాసీలు ఎక్కువ స్థానాలను గెలుచుకున్నారు. మొదటినుంచీ ఆసిఫాబాద్, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం స్థానాల్లో ఆదివాసీలు గెలుపొందుతుండ గాబీ బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, వైరా శాసనసభ స్థానా ల్లో మాత్రం బంజారాలు గెలుస్తూ వస్తున్నారు. ఖానాపూర్, ములుగు, ఇల్లం దు నియోజకవర్గాల్లో మాత్రం బంజారాలు గాని, ఆదివాసీలు గాని వరుసగా మూడు పర్యాయాలు ప్రభావితం చూపలేకపోయారు. బీఆర్ఎస్ సర్కారు రెండుసార్లు మంత్రిమండలిలో బంజారాలకు అవకాశం కల్పించగా, మూడవసారి కాంగ్రెస్ పార్టీ ఆదివాసీలకు స్థానం కల్పించింది. తెలంగాణలో ఆదివాసీలకు మంత్రిమండలిలో చోటు దక్కడం ఇదే మొదటిసారి. తెలంగాణలో అత్యధికంగా ఉన్న బంజారా గిరిజనులకు కాంగ్రెస్ మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం లభించలేదని చెప్పవచ్చు. బంజారా నేతను ఉప సభాపతిగా నియమించినప్పటికీ, వారిలో నిరాశ అలుముకున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గిరిజన సంఘాలు, నాయకులు తమ గొంతు వినిపించి, మంత్రివర్గంలో తమకు తగిన స్థానం కల్పించాలని కోరాల్సిన అవసరం ఉన్నది.

# కుంపిణీపురం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా





**– టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు**

**చమర్తికి ఘన స్వాగతం పలికిన కుంపిణీపురం గ్రామ ప్రజలు**

**ఆత్మీయ సమావేశంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న చమర్తి**

**ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అంటూ ప్రజలకు హామీ**

**రాజంపేట సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** కుంపిణీపురం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని గ్రామ ప్రజలకు అండగా ఉంటానని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు హామీ ఇచ్చారు.ఆదివారం నాడు కుంపిణీపురం గ్రామంలో ప్రజలతో ఆత్మీయ సమావేశానికి సీనియర్ నాయకులు యెద్దుల సుబ్బారాయుడుతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు హాజరయ్యారు.భారీ ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన గ్రామస్తులను అడిగి సమస్యలను సమస్యలను,ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును,గ్రామానికి కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పలు విషయాలపై విజ్ఞప్తులు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆదిత్యం చాలా సంతోషాన్నిచ్చిందని,గ్రామ అభివృద్ధి కోసం,ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,అండగా ఉంటానని భవిష్యత్తులో కుంపిణీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, అమ్మినేని విజయ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, పరశురాం నాయుడు, రాము యాదవ్,గ్రామ టిడిపి అధ్యక్షులు గణపతి సుధాకర్ రాయల్, కన్వీనర్ గణపతి భాస్కర్ రాయల్, గ్రామ ప్రధాన కార్యదర్శి సాయి మహేశ్వరి రాయల్, కోనేటి శివ రాయల్, చెరువులపల్లి హరి బాబు, సాయి వెంకట నరసయ్య, చింతకాయల నరసింహులు, నువ్వుల శివయ్య, పల్లిపాటి నరేష్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్యా ఆరోగ్యశాఖ మంత్రివర్యులు







**ఉద్యమ శ్రేయోభిలాషి**

**మందకృష్ణమాదిగగారి అత్యంత అభిమాన సోదరులు**

**మదనపల్లి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** గౌ శ్రీ సత్యకుమార్యాదవ్ గారు మదనపల్లిలో జరిగిన సత్య అన్నతో ఆత్మీయ సమ్మేళన లో జనసేన, మైనారిటీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది ఈ సభ లో మదనపల్లిలో తను చదివిన రోజులు నుండి తనకున్న అనుబంధం గురించి భావోద్వేగం తో మాట్లాడం జరిగింది అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో తన గెలుపు కోసం కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు అమితాషా గారు, మా మందకృష్ణన్నగారు రెండు సార్లు ప్రచారానికి రావడం, మా తమ్ముడు నరేంద్ర 40రోజులు తన టీం తో కష్టపడడం తన గెలుపు లో అత్యంత కీలక పాత్ర వహించారని గుర్తు చేసుకోవడం సత్యన్న లోని కృతజ్ఞతా విలువులకు నిదర్శనం గా నిలిచారు అనంతరం సత్యన్న గారు మా ఇంటికి విచ్చేసి మా ఆథిత్యాన్ని స్వీకరించి, దాదాపు 40 నిముషాలు మా కుటుంబ సభ్యులతో గడపడం జరిగిందిఈ సందర్బంగా సత్యన్నగారు, మందకృష్ణన్న గారితో ఫోన్ లో మాట్లాడుతూ ఇరువురు యోగక్షేమాలు, భవిష్యత్ ఉద్యమకార్యక్రమాలు, తదితర అంశాల గురించి సంతోషం గా మాట్లాడుకోవడం జరిగింది.అత్యంత బిజీ షెడ్యూల్ లో కూడా నాయకులతో, కార్యకర్తలతో ఫొటోస్ దిగి, వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం తన వంతు బాధ్యతలను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు

# రాష్ట్రవ్యాప్తంగా వైసిపి దిగజారుడు రాజకీయాలు

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో దిక్కు తోచని స్థితిలో వైసిపి**

**ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు ఏమీ లేక రైతుల పేరుతో డ్రామా**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** రాష్ట్రంపై ఆంబోతుల్లాపడి దోచుకున్న అంబటి రాంబాబు ప్రస్తే సన్ లో నారా లోకేష్ బాబు గారి పై నోరు పారేసుకోవడం తగదని గాజుల ఖాదర్ భాషా తీవ్రంగా దుయ్యబట్టారు.ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని ప్రజలు ఛీ కొట్టిన ముఖాన్ని తుడుచుకొని ప్రభుత్వంపై విషం చిమ్మడం అంబటి రాంబాబుకు అలవాటు అని గాజుల ఖాదర్ భాషా తెలిపారు మరొక ప్రక్క వైసిపి నాయకులు ఉల్లి రైతులను ఆదుకోవడం లేదంటూ ఉల్లి ధరలు తగ్గాయంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు ఖాళీ పురుగుమందు డబ్బాలో మద్యం పోసి తాగిన వైసిపి కార్యకర్తలు పురుగుమందు డబ్బాలో మద్యం పోసుకుని తాగిన కృష్ణ వెంకట్ ఉల్లి రైతుల మేము ఆత్మహత్య చేసుకుంటున్నామంటూ సెల్ఫీ వీడియోలు తీయడం వారి నీచమైన దిగజారు తనానికి నిదర్శనమని తెలిపారు దీంతో బయటపడ్డ వైసీపీ సృష్టించిన నకిలీ రైతుల డ్రామా బాగోతం అని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకున్నారని తెలిపారు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ కూడా నిర్వహించారని డిమాండ్ మేరకు రైతులకు ఎరువులు కూడా అందిస్తున్నారని ప్రస్తుతం అన్ని జిల్లాల్లో 77 వేల టన్నులు ఎరువులు ఉన్నాయని మరో 10 రోజుల్లో 41 వేల టన్నులు ఎరువులు వస్తాయని ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు టెలికాన్ఫరెన్స్ ద్వారా తెలిపారని చెప్పారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు సెప్టెంబర్ 10న అనంతపురం జిల్లాలో జరగబోతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభకు వెళ్లేందుకు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ నిలబెట్టుకున్నందుకు రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నందుకు సభకు వెళ్లి చంద్రబాబు నాయుడు గారికి ఆశీర్వాదాలు ఇవ్వాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి శివారెడ్డి రమణారెడ్డి రోఫా తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మధిరే రంగా సాయి రెడ్డి చేతుల మీదుగా అందుకున్న మద్దిరేవుల రామాంజనేయులు



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సెలెక్షన్ చేసి లో వివిధ సేవలను గుర్తించి అన్ని రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ప్రజా సంకల్ప వేదిక ద్వారా సేవను గుర్తించి ఉమ్మడి జిల్లాలో శ్రీహరి డిగ్రీ కాలేజ్ బాలాజీ నగర్ ఐటీ దగ్గర ఆదివారం రాష్ట్రస్థాయి సేవరత్న అవార్డు పుష్కరాలు 2025 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది శ్రీ మధిరె రంగా సాయి రెడ్డి ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ జాతీయ అధ్యక్షులు చేతుల మీదుగా సేవరత్న అవార్డు, అందుకొని చాలువతో సత్కరించి, సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది మద్దిరేవుల రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు , స్నేహితులు, ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు ,వివిధ జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధం ట్రిప్పర్ల డ్రైవర్ల నూతన యూనియన్ రామాపురం మండల కమిటీ ఏకగ్రీవం

అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ



**రామాపురం సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** ట్రిప్పర్ల డ్రైవర్ల సమస్య లను పరిష్కరించాలని ఏ ఐ సి సి టి యు అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు ఆదివారం. గువ్వల చెర్వులో టిప్పర్లు డ్రైవర్ల. సమావేశం. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిప్పర్లు డ్రైవర్లకు తక్కువ జీతం ఇవ్వడం చాలా దారుణం అన్నారు తక్షణమే ట్రిప్పర్ల యాజమాన్యం డ్రైవర్లకు జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు నిరంతరం ట్రిప్పర్లు డ్రైవర్లు రాత్రి అనక పగలనకా కుటుంబాలను వదిలేసి దూర ప్రాంతాలకు డ్రైవింగ్ చేస్తూ చాలీచాలని జీతాలతో నాన్న అవస్థలు పడుతున్నానన్నారు వెంటనే టిప్పర్ల డ్రైవర్లకు జీతాలు పెంచి బత్తాలు కూడా పనికి తగ్గ బత్తాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే వారికి భద్రత కలిగించాలని కోరారు టిప్పర్ల డ్రైవర్ల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఏఐసిసి టి యు చేస్తుందన్నారు అనంతరం టిప్పర్ల డ్రైవర్ల రామాపురం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద న్నారు ట్రిప్పర్ల డ్రైవర్ల మండల నూతన కమిటీ. అధ్యక్షులుగా ఎ వెంకటరమణ మండల కార్యదర్శిగా వి మనోహర్. గౌరవ అధ్యక్షులుగా. మావులూరి విశ్వనాద ఉపాధ్యక్షులుగా ఎం సెల్వ నిత్యపూజ. కోశాధికారి గా శశికుమార్ సహాయాకార్యదర్శి గా జి రామక్రిష్ణ. కమిటీ సభ్యులు గా ఓబులేసు. చంద్రశేఖర్ రామక్రిష్ణ మహేష్ మహేంద్రలను. మొత్తం 15 మందితో నూతన మండల కమిటీ నీ.ఎన్నుకోవడం జరిగిందన్నారు.అభినందనలతో మావులూరి విశ్వనాథ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాధ

## గురుబ్రహ్మ అవార్డు అందుకున్న డా తిరువీధుల రాజరాజేశ్వరి.





**పోడూరు, సెప్టెంబర్ 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి గురుబ్రహ్మ అవార్డు ఆదివారం అందుకున్నారు.విశాఖపట్నానికి చెందిన ప్రముఖ సేవాసంస్థ మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పురస్కార మహోత్సవ కార్యక్రమంలో ఆ సంస్థ కార్యనిర్వాహక సభ్యులు మరియు విజయవాడ నగర ప్రముఖుల చేతులమీదగా రాజరాజేశ్వరి ఈ అవారును అందుకున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలలోనూ, విద్యా రంగంలోనూ విశేషంగా కృషిచేసిన వారికి ప్రతి సంవత్సరం గురుబ్రహ్మ అవార్డుతో సత్కరిస్తుంటామని మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిర్వహకులు తెలిపారు . గురుబ్రహ్మ అవార్డు అందుకున్న కళాశాల ప్రిన్సిపాల్ డా రాజరాజేశ్వరి కి కాలేజీ డెవలప్ మెంట్ కౌన్సిల్ సెక్రటరీ డా వీరరాఘవయ్య ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు .

## ఉపాధి వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి. వ్య. కా. సం. డిమాండ్.




**పోడూరు, సెప్టెంబర్ 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం పోడూరు మండల కార్యదర్శి మోడీ మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో కె లక్ష్మి అధ్యక్షతన వ్యవసాయ కార్మిక గ్రామసభ ఆదివారం నిర్వహించారు. ఈ సభలో మోజేష్ మాట్లాడుతూ ఉపాధి కార్మికుల వేత బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధికూలీలకు పనులు లేక జీవనోపాధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పని కల్పించి వేతనాలు ఇవ్వాలన్నారు. పనిసమయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచి వేతనాలు సకాలం లో చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవి సుధా, కే జ్యోతి పార్వతి, కొర్ల లక్ష్మి, కే నాగరాజు, కే.సరస్వతి, పి పార్వతి పీ లక్ష్మి, కె లక్ష్మి, కే వెంకటేశ్వర్లు సుహాసిని,ఏ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఆశ్రయం అనుకున్నాం కానీ విద్యార్థుల బాధలు విన్నవారెవరు?”



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** సెప్టెంబర్ 7వ తేదీ తెల్లవారుజామున అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం బహిర్గతమైంది. హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులు అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యానికి గురై, తక్షణ వైద్య సహాయం కోసం రాత్రి 2 గంటలకు ఆసుపత్రికి చేరుకున్నారు.అయితే అక్కడ పరిస్థితి మరింత షాకింగ్‌గా మారింది. అత్యవసర సమయంలో అక్కడ ఒకరు కూడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.నర్సులు కానీ, డాక్టర్లు కానీ ఎవరూ విధుల్లో లేకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి అంతా వేచి చూసినా సరైన స్పందన రాకపోవడంతో, వారికి వెంట తీసుకువచ్చిన సహ విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ప్రభుత్వ ఆసుపత్రి అంటే సాధారణ ప్రజలకు ఆశ్రయం కావాలి, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే కేంద్రంగా ఉండాలి. కానీ విధుల్లో ఎవరూ లేకపోవడం వల్ల విద్యార్థులు వైద్య సేవలు లేకుండా బాధపడడం చాలా పెద్ద నిర్లక్ష్యంగా స్థానికులు అభివర్ణిస్తున్నారు.ఈ ఘటనపై ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర విభాగంలో కూడా డాక్టర్లు, నర్సులు అందుబాటులో లేకపోవడం, ప్రజల ప్రాణాలతో చెలగాటమని స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దిపాలెం గ్రామదేవత గంగాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు..





**కాకినాడ 7( రాజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో గ్రామ దేవత గంగాలమ్మ తల్లికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున భాజ భాజంత్రీలు, మంగళ వాయిద్యాలు నడుమ ముక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వచ్చే గంధ అమావాస్యకు అమ్మవారికి పెద్ద ఎత్తున గాబు సంబరం జరిపేందుకు సంసిద్ధమై ఉన్నామన్నారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేడు అరకు ఎమ్మెల్య మత్స్య లింగం అనంతగిరి మండల పర్యటన.




**అనంతగిరి మండలం.సెప్టెంబర్ 7.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అరకు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగమత్స్యలింగం అనంతగిరి మండలం. అనంతగిరి. కోనాపురం తదితర పంచాయతీలలోసోమవారం నాడు పర్యటిస్తారని వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు.కార్యకర్తలు. నాయకులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# సిఐటియు మండల కన్వీనర్ గా బండి రంగారావు.

**పోడూరు, సెప్టెంబర్7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**సిఐటియు ఆచంట మండల ఐదో మహా సభలో 14 మంది సభ్యులతో కొత్త మండల సమన్వయ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా బండి రంగారావు, కో కన్వీనర్ గా నేల పార్టీ విజయలక్ష్మి లు ఎన్నికయ్యారు. సభ్యులుగా గుత్తుల శ్రీదేవి, సుష్మ, మట్టపర్తి నాగమణి, కోమటి నాగలక్ష్మి, చిలుకూరి వరలక్ష్మి, బొక్క ఝాన్సీ, రాఘవ పుష్పావతి, బోళ్ళ ఆదిలక్ష్మి, యండ్ర దుర్గారావు, ఎర్రగుప్పుల బాలాజీ, పూసల ఏడుకొండలు కేతా నాగాంజనేయులు ఎన్నికయ్యారు.... ఈ సందర్భంగా జరిగిన మండల మహాసభలో నూతనంగా ఎన్నికైన కన్వీనర్ రంగారావు మాట్లాడుతూ అన్ని రంగాల్లోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. సిఐటియు యూనియన్ అనేక కార్మిక యూనియన్లకు అన్నగా నిలిచి కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. సిఐటియు అండతో పోరాటాలు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను మార్పు చేసిందని ఆ




చట్టాలను సాధించుకోవాలంటే సిఐటియు యూనియన్ తోనే



సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

# అట్టహాసంగా ఇలపర్రు సొసైటీ ప్రమాణ స్వీకారం





**పోడూరు, సెప్టెంబర్ 7,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలంలో ఇలపర్రు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షుడిగా కేతా సత్యనారాయణ (సత్తిబాబు), సభ్యులుగా చేకూరి నరసింహారాజు, నల్లి త్రిమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సొసైటీ ద్వారా నూతన పాలకవర్గం రైతులుకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి మండల,గ్రామ అధ్యక్షులు కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా దుంపల రామారావు

- సేవలకు గుర్తింపుగా గురుతర బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానం
- పలాస ,ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గాల కేటాయింపు
- నియామకం పట్ల పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపిన రామారావు
- హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు కు అరుదైన గౌరవం లభించింది. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శులుగా ఐదుగురిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా పార్టీకి అందించిన సేవలను దృష్టిలో పెట్టుకుని ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన దుంపల రామారావును పార్టీ రాష్ట్ర కార్యదర్శి( పార్లమెంట్ ) గా నియమిస్తూ పలాస , ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గాలను కేటాయించింది.వైసిపి పార్టీ ఓటమి పాలు అయిన తర్వాత కూడా నిరుస్సాహ పడకుండా వరుసగా కార్యక్రమాలు చేపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో రామారావు కు పార్టీ అధిష్టానం గురుతర బాధ్యతలను అప్పగించింది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గ్రామ స్థాయి నుండి వైసిపి పార్టీ పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచేలా చేపడుతున్న చర్యలే నేడు రామారావు పట్ల పార్టీ అధిష్టానంకు నమ్మకాన్ని ఏర్పరిచాయి.. రీజనల్ కో ఆర్డినేటర్ ,పార్లమెంట్ పరిశీలకులు పార్టీ రాష్ట్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుని వారికి సహాయకారిగా ఉంటూ భాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దుంపల రామారావు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ అధిష్ఠానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తనను పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమించినందుకు గానూ మాజీ ముఖ్యమంత్రి ,వైసిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి , సజ్జల రామకృష్ణ ,రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ,పార్లమెంట్ పరిశీలకులు కుంభ రవిబాబు,మాజీ స్పీకర్, వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ కృష్ణ దాస్ ,మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ , ధర్మాన ప్రసాద్ , సీదిరి అప్పలరాజు భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాస్ రావు ( చిన్న శ్రీను ),పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,జిల్లా పరిషత్ చైర్మెన్ పిరియా విజయ,టెక్కలి నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ లతో పాటు పలువురు హై కేడర్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈయన నియామకం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ రామారావు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూగజీవాలకు దాహం తీర్చిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి ఉప సర్పంచ్ షేక్ మహ్మద్ రఫీ



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నెపాడు గ్రామంలో వర్షాలు పడక మూగజీవాలకు త్రాగునూరు లేక ఇబ్బందులు గురవుతుంటే స్థానిక రైతులు వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి కి తెలియ జేయగా వెంటనే నీళ్ల ట్యాంకర్ తో ఎక్కడైతే మూగజీవాలు మేతకు వెళ్లి ప్రదేశానికి ట్రాక్టర్ తో నీళ్ల ట్యాంకును వితరణ చేశారు. ఈ సందర్భంగా చుక్క రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలే కాకుండా, మూగ జీవాలు దాహం తీర్చిన యువ నాయకులు గజేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ రఫీ కి ఆ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూగ జీవాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల బాసటగా రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు



**విజయవాడ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి ప్రతినిధి** రాయలసీమ జిల్లాలకు చెందిన మాజీ సైనికులు విజయవాడకు చెందిన రెడ్‌శాండిల్ వ్యాపారస్తుల చేతిలో పొలాలు కొని మోసపోగా, వారికి బాసటగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నిలిచారు. బెంజ్ సర్కిల్‌లో వ్యాపారస్తుల కార్యాలయంలో చర్చలు జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారిని నిలదీశారు. సమస్య పరిష్కరించకపోతే పోలీసు, రెవిన్యూ అధికారులను సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో వ్యాపారస్తులు వెనక్కి తగ్గి త్వరలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కోశాధికారి కె. ఉమామహేశ్వర రావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకు ముఖ్య విజ్ఞప్తి :




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దాదాపు అమలు చేయడంలో విజయం సాధించిన సంధర్బంగా ఈ నెల 10 వ తేదీ అనంతపురం నగర శివార్ల లోని జిఎంఆర్ గ్రౌండ్స్ లో జరిగే “ సూపర్ సిక్స్ సూపర్ హిట్ “ భారీ బహిరంగ సభలో గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు మొదటి సారి డిప్యూటీ సీఎం హొదాలో అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న మన జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు రాష్ట వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులు పాల్గొంటున్న సందర్బంగా ఈ కార్యక్రంలో పామిడి మండల జనసేన నాయకులూ, వీర మహిళలు , జనసైనికులు ,పవన్ కళ్యాణ్ గారి అభిమానుకు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని“సూపర్ హిట్” చేయవలసిందిగా కోరుచున్నాము .

ఇట్లు.
జనసేన పార్టీ, పామిడి మండలం..
గుంతకల్లు నియోజకవర్గం...

# ఊడిగ శ్రీనివాసరావు సొసైటీ చైర్మన్ పదవికి న్యాయం చేస్తాడు





: ఆచంట ఎమ్మెల్యే పితాని

**ప్రజా జ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, సెప్టెంబర్ – 7 :** టిడిపి కార్యకర్తగా నాయకుడిగా పార్టీ నిబంధనలకు కట్టుబడి నీతి, నిబద్ధత, పట్టుదల, అంకితభావం, కార్యదీక్ష, ఐక్యమత్యం, అన్యోన్యత కలిగిన నిజాయితీపరుడని, సొసైటీ చైర్మన్ పదవికి న్యాయం చేసి రైతుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తాడనే నమ్మకంతో ఊడిగ శ్రీనివాసరావును కవిటం విశాల సహకార పరపతి సంఘం (సొసైటీ) త్రిసభ్య కమిటీ చైర్మన్ పదవికి ఎంపిక చేశానని, ఆయన ఆ పదవికి వన్నె తీసుకువస్తారని మాజీమంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, పోలిట్ బ్యూరో సభ్యుడు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కవిటంలో త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత త్రిసభ్య కమిటీ చైర్మన్ ఊడిగ శ్రీనివాసరావు, సభ్యులు గుత్తుల త్రిమూర్తులు కడలి వెంకటేశ్వరరావులు ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వారికి సాలువాలను కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊడిగ శ్రీనివాసరావు ప్రారంభ నుండి టిడిపిలోనే ఉంటూ పార్టీ ప్రతిష్టకు, బలోపేతానికి కృషి చేసిన నిజమైన కార్యకర్త నాయకుడు అన్నారు. కూటమి ప్రభుత్వం సొసైటీలకు త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును గ్రామం, నాయకుల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీల బలోపేతానికి ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినందుకు ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టి దాడులు నిర్వహించారు అన్నారు. తమ ప్రభుత్వం తప్పు చేస్తే ప్రశ్నించే అధికారాన్ని ప్రజలకే ఇచ్చామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను 90 శాతం అమలు చేసి మిగిలిన పథకాలు అమలు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన ప్రభుత్వం అమలుకు సిద్ధంగా ఉందన్నారు. కె విటమి సొసైటీ చైర్మన్లు గా పదవీ బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు అందరికి జ్ఞాపికలు అందజేసి సాలువాలు, పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, కవిటం గ్రామ సర్పంచి చిట్టిగుళ్ల పూర్ణిమ, సొసైటీ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ, టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మేడపాటి గంగాధర్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ రెడ్డి, పాలకొల్లు డిసి చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణ, టిడిపి అధ్యక్షుడు వెలగల బుల్లి రామిరెడ్డి, పోడూరు మండల టిడిపి అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు రుద్రరాజు రవిరాజు, గణపతినీడి రాంబాబు, జిన్నూరు మాజీ సర్పంచి పాలవలస తులసిరావు తదితరులు మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులను గుర్తించి, నామినేటెడ్ పదవులను అందించి పార్టీపై బాధ్యత కలిగిన నేతలుగా తయారు చేయడంలో ఆచంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆయనకు ఆయనే సాటి అన్నారు. కవిటం సొసైటీ చైర్మన్ గా ఊడిగ శ్రీనివాస రావును ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శ్రీనివాస్ రెడ్డి, పోడూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, పోడూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు బొంతు కాశి విశ్వనాధ్ పోడూరు వైస్ సర్పంచ్ జయ రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, జిన్నూరు మాజీ వైస్ సర్పంచి యరకల శ్రీనివాస్, పోడూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, కవిటం, జగన్నాధపురం, పి పోలవరం, కొమ్ముచిక్కాల రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై త్రిసభ్య కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# జగన్మోహన్ రాజు నాయకత్వంలో టీడీపీ విజయానికి కృషి చేస్తాం

రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి ని ఘనంగా సన్మానించిన కూచివారిపల్లి గ్రామస్తులు

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచితస్థానం

కూచివారిపల్లి టిడిపికి అడ్డా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు






**రాజంపేట సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** కూచువారిపల్లి గ్రామం టిడిపికి కంచుకోట అని అలాంటి గ్రామానికి గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాననీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. ఆదివారం రాజంపేట టిడిపి కార్యాలయంలో కూచువారిపల్లి గ్రామస్తులు చమర్తి నీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరై కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, రాజంపేట టిడిపి ఇన్చార్జిగా అందరివాడు, కార్యకర్తలకు అండగా ఉండే నాయకులు అధిష్టానం నిర్ణయించడం మనకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే టిడిపి ఇన్చార్జ్ చమర్తి ఆధ్వర్యంలో రాజంపేటలో టిడిపి విజయానికి మరింతగా కృషి చేస్తామని తెలియజేస్తూ ఆయనను యజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తెలుగుదేశం అండగా ఉన్న ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని, ఈ కార్యకర్తను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని, కూచి వారి పల్లి గ్రామం ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయి టిడిపి జెండా ఎగరవేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూచివారిపల్లి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది

# మేదర సంఘానికి అండదండలు అందిస్తాం

**మేదర కులస్తులకు చేయూత ఇచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధం**

**ఆంధ్రప్రదేశ్ మేదర సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు**




**రాజంపేట సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ మహేంద్ర (మేదర) సంఘం కు అన్ని విధాల అన్నదండలు అందిస్తూ, వారికి అన్ని విధాల చేయూత ఇచ్చేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమని రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. ఆదివారం రాజంపేట బివిఎన్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ మహేంద్ర (మేదర) సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘం కు ఎటువంటి సాయం కావాలన్నా తాము చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే తమ అభిమతమని, ప్రతి ఒక్కరి జీవిత ప్రమాణాలతో పాటు సమాజంలో వారికి గౌరవస్థానం కల్పించేందుకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని, అలాగే వారికి కావలసిన సౌకర్యాలు సమస్యలు, పరిష్కారానికి కృషి చేస్తామని చమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమేజర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ్రంధి రామోజీ, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కోలే నరసింహారావు, రాష్ట్ర సభ్యుడు శ్రీహరి ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఆర్ల ఈశ్వరమ్మ, పోలేపల్లి నాగరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మానతత్వం చాటుకున్న రాయవరం సర్పంచ్ షరీఫ్

సుండుపల్లి టు రాయచోటి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టిన రాయవరం సర్పంచ్ షరీఫ్

దెబ్బతిన్న రోడ్డును సొంత డబ్బులతో మరమ్మత్తు పనులు చేపట్టిన రాయవరం సర్పంచ్ షరీఫ్



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సుండుపల్లి నుంచి రాయచోటికి వెళ్లే రహదారిలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును ఎవరు పట్టించుకోకపోవడంతో అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ప్రయోజనం లేదని వాహనదారులు వాపోతున్న నేపథ్యంలో రాయవరం సర్పంచ్ షరీఫ్ మాన తత్వం చాటుకొని సుండుపల్లి నుంచి రాయచోటి కి వెళ్లే రహదారిలో పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును రాయవరం సర్పంచ్ షరీఫ్ స్వయంగా తన సొంత డబ్బులతో గుంతలు ఉన్న రోడ్లను జెసిబి సహాయంతో అలాగే ఆర్ఎండి అధికారుల సహాయంతో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టారు సుండుపల్లి నుంచి రాయచోటికి వెళ్లే రోడ్డు చూస్తే చాలా ఘోరంగా ఉంది వాహనదారులు వెళ్లడానికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఒక మంచి మనసుతో ముందుకొచ్చి సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టిన రాయవరం సర్పంచ్ షరీఫ్ గారికి వాహనదారులు అభినందనలు తెలియజేశారు

## లక్కిరెడ్డిపల్లి లో నెలవారీ ఆర్ఎస్ఎస్ సమావేశం



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది సంవత్సర సందర్భంగా అక్టోబర్ 2 విజయదశమి నుంచి శతాబ్ది కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. విజయదశమి ఉత్సవాలకు ముందస్తుగా స్వయంసే వకులతో మండల సాంఘిక ఈరోజు విశ్వభారతి హైస్కూల్ నందు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరిగింది. అక్టోబర్ 2 ఘనవేష్ గురించి ఈ సమావేశంలో మాట్లాడడం జరిగింది. అన్నమయ్య జిల్లా సహసంస్కృతి ప్రముఖ్ తుమ్మల హరినాథ్, లక్కిరెడ్డిపల్లి ఖండ ధర్మ ప్రచారఖ్ భాస్కర్ రెడ్డి నాయకులు వీరారెడ్డి బిజెపి నాయకులు వెంకటరామరాజు ఆర్ఎస్ఎస్ నాయకులు, విశ్వనాథ్, వెంకటేష్ భజరంగ్దల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సాంఘిక్ కార్యక్రమంలో 1.లక్కిరెడ్డిపల్లి, 2.అప్పయ్య కొండయ్య గారిపల్లి, 3.దిన్నెపడు. 4)మద్దిరేవుల 5) కొనంపేట 6)అనంతపురం 7) కుర్నూతల గ్రామ పంచాయతీల నుండి స్వయంసేవకులందరూ పాల్గొన్నారు

## ఏ పీ రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి... బ్రాహ్మణులకు



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 07** రాష్ట్రంలో బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, వారి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, రాష్ట్ర అధ్యక్షుడు కోలూరు సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్కే మనోహర్‌రావు, జిల్లా నాయకులు దుర్గం బాలాజీ డిమాండ్ చేశారు. కర్నూలులో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, బ్రాహ్మణులు సాంప్రదాయ వృత్తులు, పూజారితనం ఆధారంగా జీవనం సాగిస్తున్నప్పటికీ ఆధునికత, ఆన్‌లైన్ సేవల విస్తరణతో ఆలయాల్లో పూజారుల ఆదాయం తీవ్రంగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. చిన్న చిన్న పండుగలకూ అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, ఉపాధి అవకాశాల్లో తగిన మద్దతు లభించడం లేదని, స్వతంత్ర వ్యాపారాల కోసం ఆర్థిక వనరులు అందుబాటులో లేవని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ బోర్డు ద్వారా కొంతమేర చర్యలు తీసుకున్నా, అవి సరైన రీతిలో అమలు కావడం లేదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ నిధులు కేటాయించాలని కోరారు. నిజంగా అవసరమైన వారికి సబ్సిడీలు, విద్యా సహాయాలు, ఉపాధి ప్రోత్సాహకాలు చేరేలా చూడాలని కోరారు. బ్రాహ్మణుల సామాజిక–ఆర్థిక స్థిరత్వం కోసం ప్రత్యేక పథకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ, కోశాధికారి పులిపాక ప్రసాద్, మెంబర్షిప్ కమిటీ కన్వీనర్ హెచ్ కె రాజశేఖర్ రావు పెద్దలు బ్రాహ్మణుల కోసం ఎంతో కష్టపడుతున్నారు తెలిపారు. ?

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.






## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 07** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట ్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ఈనెల 08న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 08న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## రైతు సమస్యలపై గళమెత్తిన వైఎస్ఆర్ పార్టీ

అన్నదాతకు బాసటగా బాపట్లలో పోస్టర్ ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి






**బాపట్ల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో రైతులను ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్ సమస్యలతో ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అన్నదాత పోరు పేరుతో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు.ఆదివారం బాపట్లలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రఘుపతి, రైతుల సమస్యలను పరిష్కరించకుండా, ఎరువుల సరఫరాలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా అన్నదాతలు కష్టాలు పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. రైతు బతకలేని పరిస్థితి వస్తే రాష్ట్ర అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. రైతుల పక్షాన పోరాడే క్రమంలో, ఈనెల 9వ తేదీన బాపట్ల ఆర్డీవో కార్యాలయం ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రైతు సమస్యలపై గళమెత్తారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి బాపట్ల వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు వైసిపి జిల్లా యువజన నాయకుడు సిహెచ్ చెంచయ్య బాపట్ల వైసిపి నియోజకవర్గ ఆర్టిఐ అధ్యక్షుడు జోగి రాజా తదితరులు పాల్గొన్నారు

# తక్కువధర బంగారం పేరుతో వ్యాపారులపై దోపిడీ 24 గంటల్లోనే నిందితుల అరెస్టు

**బాపట్ల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెం గ్రామంలో కర్ణాటకకు చెందిన బంగారు వ్యాపారులను తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మబలికి రూ.14 లక్షల నగదు దోచుకున్న ఏడు మంది నిందితులను పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేశారు. చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ తెలిపిన వివరాల ప్రకారం గంగావతి, కొప్పల్ జిల్లాకు చెందిన నిందితులు కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన కారులో పారిపోతుండగా దోర్నాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.14 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు నాలుగు నెలలుగా బంగారు వ్యాపారులను నమ్మబలికే ప్రయత్నం చేసినట్లు విచారణలో తేలింది. తక్కువధర బంగారం పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో ఐటీ కోర్ బృందం, సీసీ కెమెరా ఫుటేజ్, టోల్ ప్లాజా వివరాలు కీలకంగా ఉపయోగపడ్డాయి. కేసును చాకచక్యంగా ఛేదించిన చీరాల డిఎస్పీ, సిఐ, ఎస్సై, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



## ముదునూరికి వైసీపీ నేతలు సంఘీభావం..

రామరాజు పై అక్రమ కేసు పెట్టడంపై అండగా ఉంటామని భరోసా..



**కాకినాడ 07 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు తండ్రి రామరాజు పై ఇటీవల రాజకీయ కక్షలో భాగంగా మహిళతో అక్రమ కేసు బనాయించడంపై ఉభయగోదావరి జిల్లాల నుండి వైసీపీ నేతలు ఆదివారం మురళి రాజు స్వగ్రామం ధర్మవరంలో ఆయన నివాసం వచ్చి సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన పార్టీ తరపున అండగా నిలుస్తామని మురళి రాజుకు భరోసా కల్పించారు.ఈ పరిణామంపై అమలాపురం కు చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జొన్నూరి బాబి ముఖ్య నాయకులు, పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి శ్రీ గుడాల హరి గోపాలరావు ( గోపి ) , రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి మరియు కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, సివియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు తదితరులు కలిసి ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి మురళీ రాజు కృతజ్ఞతలు తెలిపారు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజా బేగ్ కు సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సు అవార్డు ప్రధానం




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 07** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కర్నూలు సంస్థ వారు సంయుక్తంగా జాతీయ ఉపాధ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మరియు నంద్యాల జిల్లా లలో ఉత్తమ సేవలు అందించిన 24 గురు ఉత్తమ ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్స్ అవార్డు 'ను ప్రధానం చేసారు.ఈ అవార్డు కు వెల్దుర్తి గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజబేగ్ ను ఎన్నిక చేసి అవార్డు అందించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఖాజబేగ్ దంపతులను జ్ఞాపిక, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ప్రస్తుతం ఖాజా బేగ్ గ్రేడ్ 2 హెడ్ మాస్టర్ గా రామలింగయ్య పల్లి గ్రామము తుగ్గలి మండలములో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్తులు రాయపాటి శ్రీనివాస్ ఏ.పి స్పెషల్ పోలీసు డిఎస్పీ మహబూబ్ బాష, ఇంజనీరింగ్ కాలేజీ అధినేత కె.వి.సుబ్బారెడ్డి ,తదితర ప్రముఖులు పాల్గొని గురువులను అవార్డులతో సన్మానించి గురువుల యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు.

## నేడు యధావిధిగా మీకోసం కార్యక్రమం కలెక్టర్ పి. ప్రశాంతి



**రాజమహేంద్రవరం/తాళ్లపూ డి,సెప్టెంబరు7, ప్రజాజ్యోతి న్యూస్** ప్రజల సమస్యలకు పరిష్కారం వేదిక మీకోసం యధాతధంగా జరుగునని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆది వారం ఒక ప్రకటనలో తెలియ చేశారు సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేది క (మీకోసం కార్యక్రమం) నిర్వ హించబడుతుందన్నారు.ప్రజలు తమ సమస్యలపై అర్జీలు నేరుగా సమర్పించు కోవచ్చు అని అలాగే అర్జీలు ముందుగా మీకోసం. ఏపి. గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చును అని పేర్కొన్నారు. ఇప్పటికే సమర్పించిన అర్జీల స్థితి లేదా కొత్తగా సమ ర్పించాల్సిన అర్జీలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నంబర్‌కు కాల్ చేసి నేరుగా సమాచారం తెలుసుకొనే అవకాశం ఉందని తెలిపారు ప్రజల సౌకర్యార్థం రాత సహాయకులు, రిసెప్షన్ కౌంటర్లు, జిల్లా మరియు మండల స్థాయి అధికా రుల హాజరు, వికలాంగు లకు ప్రత్యేక సౌకర్యాలు, తాగు నీరు వంటి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు జిల్లా ప్రజలం దరూ ఈ అవకాశాన్ని వినియోగిం చుకొని తమ సమస్యలను పరిష్క రించుకోవాలని కలెక్టర్ తెలిపారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## అయ్యవారిపల్లి లో చీని పంట రైతులను కలిసి వారి కష్టాలను తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** వేంపల్లి మండల పరిధిలోని అయ్యవారిపల్లి లో చీని పంట రైతులను కలిసి వారి కష్టాలను తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు.ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి కామెంట్స్ చేశారు.చీని పంటకు ధరలు లేక రైతులు అల్లాడుతున్నారు.పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి.ప్రభుత్వం పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి. దళారుల దందాను అరికట్టాలి..కూటమి నాయకులు బాధ్యతలు తీసుకొని రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలి సాఫ్ట్వేర్ డెవలప్ చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితిలో కనిపించడం లేదు చీనీ రైతులు నష్టపోతే చూస్తూ ఊరుకోం వారికి అండగా తాముంటాం.ఈ కార్యక్రమములో వేంపల్లి మండల అద్యక్షులు రామకృష్ణ, చక్రాయపేట మండల అద్యక్షులురామాంజనేయులురెడ్డి ,నాయకులు వేమయ్య,బద్రీనాథ్, ఉత్తన్న, ఆదిల్, రమణ తదితరులు రైతులు సంజీవ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పవన్ కుమార్ తదితరులు

## దిగువ ఇందుకూరుపల్లెలో వినాయక నిమజ్జనం

**కార్యక్రమంలో టపాసులు పేలి ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికత్స పొందుతున్న వారిని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** రాయచోటి రూరల్ మండలం అబ్బవరం గ్రామం దిగువ ఇందుకూరు పల్లెలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో టపాసులు పేలుస్తుండగా ప్రమాదవసాత్తు అక్కడే ఉన్న శివశంకర్, మనోజ్ ఇద్దరికీ కాళ్లకు తీవ్రమైన గాయాలు అయిన విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హుటాహుటిన ఇందుకూరు పల్లెకు వెళ్లి అంబులెన్సు లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడి ప్రధమచికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం ప్రసాద్ బాబు గారు దగ్గర ఉండి వాళ్ళ బంధువులతో మాట్లాడి తిరుపతికి పంపడం జరిగింది.

## జన్యులోపంతో ఒక తల, ఆరు కాళ్లతో గొర్రె పిల్ల మృతి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని కుంటలముందర కురవపల్లెకు చెందిన పశు కాపరి వెంకట సుబ్బయ్యకు చెందిన గొర్రెకు జన్యు లోపం కారణంగా గర్భంలోనే ఒక తల, ఆరు కాళ్లతో గొర్రె పిల్ల శనివారం సాయంత్రం మృతి చెందింది. గొర్రెకు ప్రసవ సమయంలో ఇబ్బంది తలెత్తడంతో గ్రామానికి చెందిన పశువైద్యుడు ఓబులేసు వెంటనే వెళ్లి చికిత్స అందించారు. అయినప్పటికీ ఆ గొర్రె పిల్ల ప్రాణాలను కాపాడలేకపోయారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## సర్వరాజపురంలో గుండెపోటుతో రైతు మృతి



**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 07** వెల్దుర్తి మండలం, సర్వరాజపురం గ్రామంలో రైతు మీసాల పుల్లయ్య సుంకన్న అనే టిడిపి సభ్యుడు గుండెపోటుతో మరణించడం జరిగినది. మరణించిన విషయం తెలియగానే ,వెల్దుర్తిమండలం నాయకులు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ గారు సర్వ రాజపురం గ్రామానికి వచ్చి, మీసాల పుల్లయ్య పార్థివదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి, ధైర్యం,చెప్పి ఓదార్చడం జరిగింది ఒక ఎకరం పొలం కౌలుకు రెండు ఎకరాలు తీసుకున్నాడు రెండు లక్షల అప్పు ఉన్నది మూడు సంవత్సరాల నుంచి పంటలు పండక చిన్న రైతు అప్పులపాకలయ్యాడు, గుండెపోటుతో. మరణించాడుఅలాగే టిడిపి కార్యకర్తలు సిద్ధన గట్టు వెంకటేశ్వర్లు, సర్వరాజపురం జి కృష్ణ అలాగే టిడిపి కార్యకర్తలు నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పట్టవా ?

**–కూటమి ప్రభుత్వంపై యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ విసుర్లు.**




**బద్వేల్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టవా అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆదివారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆ సంఘ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తగదన్నారు. ఎన్నికలకు ముందు కల్లి బొల్లి కబుర్లు చెప్పి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. గత పాలకుల విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నింటిని రోడ్ మ్యాప్ ప్రకటించి ఏడాదిలోగా చెల్లిస్తామని ప్రకటించిన కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను మరచిపోయినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. 2023 జూలై మాసం నుండి వేతన సవరణ చేపట్టి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించడం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం 7500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. మిగతా బకాయిల చెల్లింపుల పట్ల స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డి.ఎ ల కోసం ఉద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేసే జీవో 57ను అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచడమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. ఇప్పటికే ప్రాథమిక విద్యను సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం, ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకం అమలు పేరుతో మూడో వంతు ప్రైమరీ స్కూళ్లను ఇప్పటికే సింగల్ టీచర్ స్కూళ్ళగా మార్చి వేసిందని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నదని దుయ్యబట్టారు. పాఠశాల ప్రారంభం నుండే యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్, ఎఫ్ఎల్ఎన్, లీడర్షిప్ ట్రైనింగ్ వంటి కార్యక్రమాల పేరుతో ఉపాధ్యాయులను నిరంతరం బోధనకు దూరం చేస్తున్నారన్నారు. వివిధ రకాల యాప్ లను రద్దు చేస్తామని పేర్కొంటూనే, లీప్ పేరుతో రూపొందించిన యాప్ లోనే అన్ని రకాల కార్యక్రమాలను చేయిస్తున్నారని విమర్శించారు. పరీక్షల మూల్యాంకన విధానాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చివేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయుల మినహాయించి బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో పోరాటాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ బి.రాజశేఖర్ రాహుల్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహా రావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, టి.శివప్రసాద్, లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ కిచెన్స్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గారి సతీమణి మండిపల్లి హరితమ్మగారు





**చిన్నమండెం సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా చిన్నమండెం టౌన్ బస్టాండ్ సమీపంలో చిన్ననర్సిపల్లి లోకేష్ బాబు ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాయల్ కిచెన్స్ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మగారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ముందు చూపులేని కూటమి ప్రభుత్వం

**రైతులంటే బాబు గారికి ముందు నుంచి చిన్న చూపు**
**రైతన్నలకు తోడుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్.**




**రాయచోటి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీం గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారు ఈసారైనా ఏదైనా పంట పండిస్తామంటే విత్తనాల కొరత ఎరువుల కొరత తీవ్రంగా ఉంది. కౌన్సిలర్లు ఈశ్వర్ ప్రసాద్. బుజ్జిబాబులతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ముందు చూపు లేదు ఏ సీజన్ కి ఏమి అంది వాలీ రైతులకు అని అలా ముందు చూపుతో ఉంటే ఈరోజు ఎరువుల కొరత వచ్చేది కాదు వచ్చిన అరకురా ఎరువులను అవి కూడా బ్లాక్ మార్కెట్ కి చేరినది.రాష్ట్రంలో గత ఖరీఫ్,రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగిరాలేదు. ప్రభుత్వము ఆదుకోలేదు. ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు.. ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. విత్తనాలు సరైన సమయంలో ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి కూటమి ప్రభుత్వానిది. బ్లాక్ మార్కెట్కు కూటమి నాయకుల అండదండలతో యూరియా తరలించారు. రూ.260 అమ్మాల్సిన యూరియా రూ.350 నుంచి రూ.400కు అమ్మే పరిస్థితి కల్పించారు. జిల్లాకు లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే వేల ఎకరాలకుడా ఎరువులు అందడం లేదు.గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చంద్రబాబు గారు చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు. డిస్ట్రిబ్యూటర్లే యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించినా వారిపై చర్యలు శూన్యం.గత ఏడాది నష్టపోయిన పంటలకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేయాలని కోరినా బాబు గారి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.సమస్యలపై రైతులు, ప్రతిపక్షాలు మాట్లాడితే జైళ్లో పెడతామని చెప్పడం దారుణం. రైతు సమస్యలపై మాట్లాడితే జైల్లో పెడతాను అనడం ఎంత మటుకు కూటమి ప్రభుత్వానికి న్యాయం. ప్రతిపక్షం అంటే ప్రజల పక్షం. ప్రతిపక్షం గొంతు నొక్కి ప్రజల కడుపు కొట్టాలనుకోవడం పాపం. బాబు గారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వం లో రైతులతో కలిసి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కూటమి ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ఎరువులు అందించేంతవరకు పోరాడుతాం

# సెప్టెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి

రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న సమయంలో సకాలంలో(గోల్డెన్ హవర్) వైద్యం అందక దేశ వ్యాప్తంగా వేలాది మంది చనిపోతున్నారు.
సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ చికిత్స కోసం నగదు రహిత చికిత్స పథకాన్ని అందుబాటులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం.
ఈ పథకం వలన రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్లో చికిత్స కొరకు రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు.
దేశంలో ఏ హాస్పటల్ లో అయిన చికిత్స పొందే అవకాశం.
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ పథకం రోడ్డు ప్రమాద బాధితులకు వరం. నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపుగా 6.80లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు వలన దాదాపుగా 3.72 లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సకాలంలో చికిత్స అందిస్తే కొన్ని ప్రాణాలు అయినా కాపాడే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో వైద్యానికి అవసరమైన నగదు వారి దగ్గర ఉండకపోవచ్చు.అంతే కాకుండా ప్రమాదం జరిగిన వ్యక్తి తన వివరాలు చెప్పే పరిస్థితి కూడా ఉండకపోవచ్చు.అందువలన వారి కుటుంబ సభ్యులు కు ప్రమాద విషయం తెలియక ,చికిత్స కు అవసరమైన నగదు లేక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ తరుణంలో రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్ లో ఉచిత చికిత్స అందించేలా చట్టం తేవాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితుల నగదు రహిత చికిత్స పథకం 2025 ను రూపొందించింది. ఈ పథకం క్రింద రోడ్డు ప్రమాదం చోటు చేసుకొన్న సమయంలో గాయపడిన వారికి రూ.1.5 లక్షలు వరకూ వైద్య చికిత్సలు ఉచితంగా అందనున్నాయి. మోటర్ వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైనా ఈ పథకం వర్తిస్తుంది.ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజులు దాకా ఉచిత వైద్యం అందుతుంది. ఈ పథకం క్రింద ప్రమాదానికి గురైనా వారికి దగ్గర్లో ఉన్న హాస్పటల్ లో చికిత్స అందించవలసి ఉంటుంది.ఆ హాస్పటల్ అవసరమైన సేవలు అందుబాటులో లేకపోతే ఆ హాస్పటల్ వారే రవాణా ఏర్పాట్లు చేసి వేరే హాస్పటల్ కు తరలించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తరువాత వైద్య సేవల బిల్లును పోర్టల్ లో అప్లోడ్ చేస్తే నేషనల్ హెల్త్ అథారిటీ వారికి బిల్లులు చెల్లిస్తుంది. పోలీసులు, హాస్పిటల్స్,రాష్ట్ర ఆరోగ్య సంస్థలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ అథారిటీ అమలు చేస్తుంది. ఈ పథకం రోడ్డు ప్రమాద బాధితులకు వరం లాంటింది.దీనివలన అనేక విలువైన ప్రాణాలు కపాడబడ్తాయి.ప్రమాద బాధితులకు తక్షణ ఉచిత నగదు రహిత చికిత్స అందించే రోడ్డు ప్రమాద బాధితుల నగదు రహిత చికిత్స పథకం 2025 ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.అదే విధంగా ఈ పథకం గురించి అందరికీ అవగాహన కల్పించడం తో పాటు,అన్ని హాస్పటల్స్ కు కచ్చితమైన ఆదేశాల ఇచ్చి ఈ పథకాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జి. ఎన్.ఎం.నర్సింగ్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల.

**ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, గారు మాట్లాడుతూ:**


**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 07**ఆంధ్రప్రదేశ్ వైద్య విద్యా డైరెక్టరేట్ 2025–26 విద్యాసంవత్సరానికి జీఎన్ఎం (జిఎన్ఎమ్) నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్లు చేపట్టనున్నట్లు అధికారులు ప్రకటించారు.జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ (జిఎన్ఎమ్), కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హతలు, వయోపరిమితి, దరఖాస్తు విధానం, సీట్ల లభ్యత వంటి పూర్తి వివరాలు నోటిఫికేషన్‌లో పొందుపరచబడ్డాయి అని అన్నారు.నర్సింగ్ రంగంలో చదువుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. అలాగే, అభ్యర్థులు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.నర్సింగ్ వృత్తి సేవాధర్మానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు దరఖాస్తు స్వీకరించు తేదీ 04/09/2025 నుండి 22/09/2025 వరకు దరఖాస్తు స్వీకరించబడును అని అన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మృతివనానికి భూమి కేటాయింపు సీఎం చంద్రబాబుకు పాలాభిషేకంతో కృతజ్ఞతలు



**బాపట్ల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం, స్మృతివనం, మ్యూజియం ఏర్పాటుకు 6.8 ఎకరాల భూమిని కేటాయించిన నేపథ్యంలో బాపట్ల పట్టణంలో ఆర్య వైశ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరై పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు జాతి గర్వకారణమైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తి నిలువదొక్కేలా సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ మందపాటి ఆంధ్రెయ, బీజేపీ నాయకుడు బంగారు బాబు, టిడిపి నాయకుడు బూర్లె రామ్ సుబ్బారావు, ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు కొత్తమాసు సత్యనారాయణతో పాటు ఆర్య వైశ్యులు, టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బంగారు అంగడి హైదర్ సాబ్ వారి కుమారుని షేక్ సాహుల్ హమీద్ వలీమా శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట టి డి పి ఇన్చార్జి రాజంపేట శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు



**రాజంపేట సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు. మాజీ గండికోట స్టేట్ డైరెక్టర్ గుల్జార్ భాష బామర్ది హైదర్ సాహెబ్ బంగారు అంగడి షేక్ సిరాజుద్దీన్., మరియు హైదర్ భాష కుమారుడు షేక్ సాహుల్ హమీద్. వలిమా ఫంక్షన్ లో వారికి శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరుపేరునా పలకరించిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ముస్లిం నాయకులు. షేక్ మన్సూర్ భాష, డాక్టర్ గండికోట కైజర్,, షేక్ జానీ భాష. షేక్ అహ్మద్. తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



**సెప్టెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** వెంకటగిరి అత్యంత వైభవంగా వెంకటగిరి జాతర నిర్వహణకు రంగం సిద్ధం... ఈ రోజు ఘటోత్సవం తో జాతర ప్రారంభం ఈ రోజు రాత్రి సినీ,టీవీ కళా కారులు,ప్రముఖ హాస్య నటులు, సింగెర్స్ ల తో మ్యూజికల్ నైట్ భారీగా తరలి రానున్న ప్రజలు, పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు




## ఆపదలో ఆదుకునేందుకే సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే షాజహాన్ బాషా




**మదనపల్లె సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్నవారికి ఆసరాగా సీఎం సహాయ నిధిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. ఆదివారం మదనపల్లె మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రి ఖర్చులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల సహాయ నిధి చెక్కులను ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల కోసం ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## డేరంగుల రెడ్డిప్రసాద్ ఇచ్చిన విందులో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గారు



**రామాపురం సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామం సూరకవాండ్లపల్లెలో స్టాంప్ రైటర్ డేరంగుల రెడ్డి ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు వారు ఇచ్చిన విందులో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారుఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నాగినేని వారి ఆత్మీయ విందుకు హాజరైన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి



**రాజంపేట సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** రాజంపేట నియోజకవర్గంలో ఎన్ కే ఎన్ కళ్యాణ మండపంలో నాగినేని నాగేశ్వర్ నాయుడు ఆహ్వానం మేరకు వారి ఆత్మీయ విందుకు హాజరైన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగినేని వారి కుమారుని వివాహానికి ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో బిజీగా ఉండడం వల్ల ఆరోజు రాలేకపోవడం జరిగినదనీ, కావున ఈరోజు వారి కొడుకు కోడలిని ఆశీర్వదించడం జరిగిందనీ, వారి భవిష్యత్తు నిండు నూరేళ్లు ఉండాలని మనసారా కోరుకుంటున్నాననీ, ఇక్కడికి రావడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

## వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగ వాసి ప్రసాద్ బాబు



**రాయచోటి సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబుతెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు .వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం రాయచోటీ పట్టణం గాలివీడు రోడ్డు లోని రోడ్డులో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గరికి కమిటి వారు ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన నిమజ్జనం మరియు పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బుక్కే వారి విందులో పాల్గొన్న టిడిపి యువనాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు



**సంబేపల్లి సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** సంబేపల్లి మండలంలోని దేవపట్ల గ్రామం, ఎస్టి కాలనీలో గల బుక్కే జయరాం నాయక్ ఆహ్వానం మేరకు వారు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” గారు.ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో ఎరువుల పంపిణీపై సంయుక్త తనిఖీలు ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతులకు ఎరువులు సకాలంలో, సరైన విధంగా అందుబాటులోకి వచ్చేలా బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళీ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువుల పంపిణీ కేంద్రాలు, నిల్వ గోదాములను అధికారులు పరిశీలించి, అక్రమ రవాణా లేదా నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కలెక్టర్ సూచనల మేరకు రైతులు ఇబ్బంది పడకుండా ఎరువుల పంపిణీ కేంద్రాల వద్ద తాగునీరు, కుర్చీలు, సమియాల వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు తగిన మోతాదులో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులు కాల్ సెంటర్ నంబర్ 8247040131 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ ఆర్డీవో గ్లోరియా తాసిల్దార్ సలీమా వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరా, పంపిణీ వ్యవస్థపై జిల్లా స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## మెడికల్ కళాశాలలో గవర్నమెంట్ నడపాలి




**మదనపల్లె సెప్టెంబర్ 07 ప్రజా జ్యోతి** మదనపల్లె మెడికల్ కాలేజీ, గవర్నమెంటు ఆసుపత్రిని ప్రభుత్వమే నిర్వహించాలని, పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అప్పగించరాదని కోరుతూ మదనపల్లి అభివృద్ధి వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాల ను విమర్శించారు. పేద వెనుకబడిన తరగతుల వారిని వైద్య విద్యకు,ఆరోగ్యానికి దూరంచేసే ఈచర్యలను ఖండించారు. బలమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించి ఈ ప్రజావ్యతిరేక చర్యలను ఆపాలని కోరారు.ఈనెల15న ధర్నా నిర్వహించాలని తీర్మానించారు.

## సాయిబాబు నాయుడి ఇంట ఘనంగా జన్మదిన వేడుకలు

**– మొదటి పుట్టిన రోజు సందర్భంగా మనువడు పూర్వన్స్ నాయుడుకి ఆశీర్వచనాలు అందజేసిన పలువురు**



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్:** జి సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన తూర్పు కాపు నేత మక్కా సాయిబాబు నాయుడు ఇంట ఆదివారం నాడు సంతోషాలు వెల్లివిరిశాయి. ఆయన సోదరుడు మక్కా అప్పల నాయుడి మనవడు చిరంజీవి పూర్వన్స్ నాయుడి మొదటి పుట్టిన రోజు వేడుకలు రాజాం పట్టణంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజాం పురపాలక ప్రముఖులు గ్రంధి వారి కుటంబసభ్యులు, పొట్టా వారి, కొల్లావారి,కొత్త వారి, ఛీమకుర్తి వారి కుటుంబ సభ్యులు ప్రముఖ వైద్య నిపుణులు. న్యాయవాదులు. ఉపాధ్యాయులు ,రాజకీయ ప్రముఖులు. విద్యా వేత్తలు, వ్యాపారవేత్తలు, పలు స్వచంద సంస్థ ప్రతినిధులు , వివిధ కార్పొరేటు పాఠశాల ప్రతినిధులు, వికాస తరంగని ప్రతినిధులు, తడుతారుకు పాల్గొని పూర్వన్స్ నాయుడు కు ఆశీర్వాదములు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒక బాణంఒకేసారి ఏడు సాల వృక్షాలఛేదన!



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్07 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ కడప జిల్లా వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం శ్రీరామచంద్రుడు ఒకే బాణంతో ఏడు సాల వృక్షాలను నేల కొరిగేటట్లు చేశాడని చెప్పే కుడ్య శిల్పం ఉందని రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం అన్నారు.కిష్కిందకాండలో సీతాదేవిని వెతికే క్రమంలో శ్రీరామ లక్ష్మణులు పంపాసరస్సు సమీపంలో ఉన్న ఋష్య మూక పర్వతందగ్గర హనుమంతునితో పరిచయం జరిగిందన్నారు. హనుమంతుడు శ్రీరామ లక్ష్మణులను సుగ్రీవుని వద్దకు తీసుకువెళ్లి మైత్రి చేశాడని రామాయణం చెబుతోందన్నారు. వాలి, సుగ్రీవులు అన్నదమ్ములు. వాలి ఇంద్రుని సంతానమని సుగ్రీవుడు సూర్యుని సంతానమని చెప్పారు. వాలి,సుగ్రీవుల వైరం (వాలి తమ్ము(సుగ్రీవు)ని భార్యను చెరపట్టడం)గురించి శ్రీరామ లక్ష్మణులకు సుగ్రీవుడు చెప్పాడని తెలిపారు. శ్రీరామ చంద్రుడు సుగ్రీవునికి మీ అన్న వాలిని సంహరించి నీ భార్యను అప్పగిస్తానని అభయమిచ్చాడని వివరించారు. సుగ్రీవుడు వాలి అత్యంతబలశాలని, మొండి ధైర్యం కలవాడని అంత శక్తి శ్రీరామచంద్రునికి ఉందా అని లక్ష్మణుని దగ్గర తన సందేహాన్ని వ్యక్తం చేశాడని తెలిపారు. మా అన్న వాలి ఏడు సాల(శాస్త్రీయ నామం.. షోరియా రోబస్టా, కుటుంబం.. దీప్తిరోకార్పియేసియే, పవిత్రమైన గట్టి చెక్క చెట్టు, 30 నుంచి 35 మీటర్లు పెరుగుతాయి.) వృక్షాలను కదిలించగలిగే శక్తిని కలిగి ఉన్నాడని సుగ్రీవుడు లక్ష్మణునితో చెప్పారన్నారు. సుగ్రీవుని సందేహాన్ని తీర్చడానికి ఆ శ్రీరాముడుఒకే బాణంతో ఒకేసారి ఏడు సాలవృక్షాలను ఛేదించి భూమిలో పాతి పెట్టేటట్లు చేశారని చెప్పారు. దీంతో శ్రీరామచంద్రుని అసాధారణమైన శక్తి పరాక్రమాల పట్ల సుగ్రీవునికి నమ్మకం కలిగినదని తెలిపారు . సుగ్రీవుడు శ్రీరాముని అండదండలను చూసుకొని వాలి పై యుద్ధానికి దిగగా ఒక చెట్టు ప్రక్క శ్రీరామచంద్రుడు ఉండి వాలిపై బాణం వేసి చంపాడని బొమ్మిశెట్టి వివరించారు ఈ కుడ్య శిల్పంలో హనుమంతుడు వంగి తన రెండు చేతులు జోడించి శ్రీరామ లక్ష్మణలతో సంభాషిస్తున్నట్లుగా ఆనాటి శిల్పులు అద్భుతంగా చెక్కారని రచయిత తెలిపారు. ఏడు సాల వృక్షాలకు సజీవ సాక్ష్యంగా హనుమంతుని ఎనకాల 7 నిలువు గీతలను చిత్రీకరించారని చెప్పారు. హనుమంతుని వెనకాల సాలవృక్షాలకు దగ్గరగా సుగ్రీవుడు కుడి కాలును మడత పెట్టి,ఎడమ కాలును చాచినట్లుగా చెక్కిన ఆ శిల్పుల శిల్పకళా నైపుణ్య గొప్పదని రమేష్ వెల్లడించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లేడీ డాన్ నిడిగుంట అరుణ పై లోతైన దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**సెప్టెంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి ((పజాజ్యోతి)** పోలీసు విచారణలో అరుణ అరాచకాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి... కోవూరులోని ఓ ఇంటికెళ్లి దొమ్మీ చేసిన వ్యవహారం పై తాజాగా అరుణ నేరాల చిట్టా విప్పిన ఆమె అనుచరులు రెండ్రోజుల క్రితం 'ఆయుధాల చట్టం' కింద కేసు రెండు హత్యల్లోనూ ఆమె పాత్రపై అనుమానాలు నేరాలపై సిట్ తరహాలో పూర్తిస్థాయి విచారణ కోవూరు "కి'లేడీ' నిడిగుంట అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. బాధితులు ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్నారు. నెల్లూరు జిల్లా కోవూరులోని ఓ ఇంటికి వెళ్లి దొమ్మీ చేసిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు అరుణ అనుచరులను ఇటీవల రెండు రోజులపాటు కస్టడీకి తీసుకుని చేసిన విచారణలో ఈ విషయం బయటపడినట్లు తెలిసింది. నెల్లూరులోని వెంకటేశ్వరపురం కాలనీకి చెందిన పల్లం వేణు, అంకెం రాజా, షేక్ అప్సర్, షేక్ మునీర్, మచ్చకర్ల గణేష్, ఎలీషాలను పోలీసులు విచారించారు. అరుణ నేరాల చిట్టా గురించి వారు చెప్పిన విషయాలను విన్న పోలీసులు విస్తుపోయిన్నట్టు తెలిసింది.

**ప్రస్తుతానికి అధికారికంగా లేడీ డాన్ అరుణ పై నమోదైన కేసుల ఆధారంగా ఆమె నేరాల చిట్టా చూస్తే..**

ఇప్పటికే కోవూరు లో బిల్డర్ ను బెదిరించిన కేసు గిరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసు ఓ గంజాయి తరలింపు కేసు అన్నదమ్ముల మధ్య ఆస్తి సెటిల్మెంట్ లో ఓ వ్యక్తిని తుపాకితొ బెదిరించిన కేసు ఇవి ఇప్పటివరకు నమోదైన కేసులు తో పాటు పోలీసులు సేకరించిన సమాచారం మేరకు లేడీ డాన్ అరుణ ప్రమేయం వున్న నేరాల చిట్టా... అరుణపై ఇటీవల నెల్లూరులోని నవాబుపేట పోలీసుస్టేషన్లో ఆయుధాల చట్టం కింద ఓ కేసు నమోదైంది.గతంలో అన్నాదమ్ముళ్ల ఆస్తి వివాదంలో అన్న తరపున తమ్ముడిని తుపాకీతో అరుణ బెదిరించినట్లు సమాచారం. ఒంగోలు జైలులో రిమాండు ఖైదీగా ఉన్న ఆమెను నవాబుపేట పోలీసులు పీటీ వారంటుపై కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది దీనికి తోడు తాజాగా కోవూరులో వెలుగులోకి వచ్చిన నేరంపై పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. విఓ నిరుద్యోగ యువకుడిని మోసం చేసినందుకు కోవూరులోనే కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కొడవలూరు పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన హిజ్రా హత్య కేసులోనూ అరుణ ప్రమేయముందని పోలీసులు భావిస్తున్నారు. ఒంగోలులో జరిగిన ఓ టిడిపి నేత హత్య కేసులోనూ ఆమె పాత్ర ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో జరిగిన ఓ యువకుడి అనుమానాస్పద మృతి కేసును పునర్విచారణ చేయనున్నట్లు తెలిసింది. కోవూరు మండలంలో గిరిజన మహిళలను మోసగించిందనే కేసును పరిశీలిస్తున్నారు. నెల్లూరు 'దిశ పోలీసుస్టేషన్ కేంద్రంగా సాగిన అక్రమాలపై కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

డీజీపీ ఆఫీస్ నుంచి ఆదేశాలు

**రౌడీషీటరు శ్రీకాంత్ పెరోల్ విషయమై అరుణ ప్రభుత్వంపై అనేక వివాదస్పద వ్యాఖ్యలు**

అరుణ అరెస్ట్ కు ముందు

ప్రభుత్వం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. అరుణ వ్యవహారాన్ని రాష్ట్రస్థాయి పోలీసు ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకుంటూ డీజీపీ కార్యాలయం నుంచే నెల్లూరు అధికారులకు ఆదేశాలు అందుతున్నాయి. దీంతో ఎప్పటికప్పుడు నేరాల విషయాన్ని రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులకు చేరవేస్తున్నారు. ఆయుధాల చట్టంతో పాటు 2-3 హత్య కేసులు కూడా అరుణపై త్వరలోనే నమోదయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ నేరాలపై 'సిట్' తరహా విచారణకు ప్రభుత్వం ఆదేశించే అవకాశం ఉందని కొంతమంది అధికారులు అంటున్నారు. గతంలో నెల్లూరు ఎస్పీగా పనిచేసిన పీహెచ్ రామకృష్ణను



ప్రత్యేకాధికారిగా నియమించారని ప్రచారం సాగుతోంది,కానీ నిర్ధారణ కావలి వుంది,అధికారులు విచారణ అంతా అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు .

**హెూంమంత్రి అయ్యేందుకే అనుచరులు**

హెూంమంత్రి కావాలనే లక్ష్యంతో అరుణ సాగించిన దందా చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యేగా పోటీ చేసి, ఆపై హెూంమంత్రి అయ్యేందుకు జిల్లాలో అనుచరులను తయారు చేయడంపై ఆమె దృష్టి పెట్టినట్లు విచారణలో అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఆ అనుచరుల వివరాలను కూడా ఇప్పుడు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అరుణ నేరాల కూపీని పూర్తిగా తెలుసుకుంటేనే చర్యలు తీసుకొనే అవకాశముందని పోలీసు అధికారులు భావిస్తున్నారు.

# అక్రమంగా మొరం తవ్వుతున్న వాహనాలను పట్టుకున్న గ్రామస్థులు

**లక్ష్మణ చంద:** నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలం పారుపెల్లి గ్రామంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న తరలిస్తున్న వాహనాలను గ్రామస్థులు పట్టుకున్నారు. గ్రామ శివారులోని భీమన్న గుట్ట గోసం గుట్ట 0 లను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారుపెల్లి గ్రామాన్ని ఆనుకొని ఉన్న భీమన్న గుట్ట , గోసం గుట్టలను రెవెన్యూ అధికారుల సహాయంతో ఇతర గ్రామస్థులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ గుట్టలలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. అక్రమ దందా చేస్తున్న వారికి అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు . గతంలో అనేకసార్లు తహసీల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. శనివారం భీముని గుట్ట సమీపంలో అక్రమ మొరంతవ్వకలు జరుగుతున్నాయని తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి వెళ్లి అక్రమ మొరం తవ్వుతున్న జేసీబీతో పాటు రెండు ట్రాక్టర్లను పట్టుకొని గ్రామంలోనికి తీసుకువచ్చారు. అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు . జిల్లా స్థాయి అధికారులు స్పందించి విచారణ జరిపి అక్రమంగా మొరంతవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



గ్రామస్థులు పట్టుకున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు అక్రమంగా చేసిన పట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ నాయకులు గోవర్ధన్ సాగర్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మణ చందా మండలం పారుపల్లి శివారులో మొరం తవ్వకాల కోసం ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని వెల్లడించారు. పట్టుకున్న వాహనాలపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకై మహా గర్జన సన్నాహక సదస్సు




**శేరిలింగంపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ, ఆర్.సి పురం మండలం,కొల్లూరు గ్రామం లోని బి ఆర్ జీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల,వృద్ధుల వితంతువుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగింది. వికలాంగులకు 6 వేలు పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టి, మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత, వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులు, వితంతువుల పెద్ద కొడుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వై ప్రమోద్ మాదిగ, అధ్యక్షుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కొల్లూరు గ్రామంబీ వివిఎస్ రాజు మాదిగ, ఇంచార్జి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి %ఊ% ఎం ఎస్ పి, సంగారెడ్డిబీ తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం లోని ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు,ఒంటరి మహిళలు, పెన్షన్ పెంపుకై వేలాదిగా తరలి వచ్చారు.

## రాజీవ్ గృహకల్పాలో మోగిన సంక్షేమ సంఘం ఎన్నికల నగార



**కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పా సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ మరియు గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష్య, కార్యదర్శుల పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.

## కాలనీ పార్క్ కు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వినతి



**కుత్బుల్లాపూర్ :** 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ - 3 సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని పార్కుకు ప్రహరీ గోడ నిర్మింప చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జిహెచ్ఎంసి పరిధిలోని అనేక కాలనీలలో పార్కులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా మరిన్ని పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఫేజ్ - 3 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుధాకర్, మాలాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ సోమ్లు నాయక్ జన్మదిన వేడుకలు!

**నందిగామ :** కొత్తూర్ మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ సోమ్లు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మాదారం నరసింహ, మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణ గౌడ్, జాండగూడెం శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ రెడ్డి, మాదారం పరంధాములు, యాసిన్, లచ్చు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 'సైమా 'లో సత్తా చాటిన 'కమిటీ కుర్రోళ్లు'

'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025'(సైమా) లో 'కమిటీ కుర్రోళ్లు' సినిమా సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ చిత్రం గతేడాది ఆగస్ట్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 24.5 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక? అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

# హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్..

## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.





## డ్యాన్సర్, సింగర్, హీరోయిన్.. ఇన్ని టాలెంట్స్ ఉన్నాయా?

రీసెంట్ వీకెండ్‌లో మూడు సినిమాలొస్తే ఏ మాత్రం అంచనాల్లేని 'లిటిల్ హార్ట్స్' అనే చిన్న చిత్రం ఊహించని సక్సెస్ అందుకుంది. తొలిరోజే బ్రేక్ ఈవెన్ అయినట్లు తెలుస్తోంది. అయితే ఈ మూవీలో లీడ్ రోల్స్ చేసిన మౌళి, శివాని నాగారంతో పాటు హీరో ఫ్రెండ్‌గా చేసిన జయకృష్ణని అందరూ ప్రశంసిస్తున్నారు. మౌళి, జయకృష్ణ యూట్యూబర్స్ అని చాలామందికి తెలుసు. కానీ కాత్యాయని పాత్రలో హీరోయిన్‌గా కనిపించిన శివాని ఎవరా అని సెర్చ్ చేస్తున్నారు? ఇంతకీ ఎవరీమె? డీటైల్స్ ఏంటి? ఈ సినిమాలో మౌళితో పాటు కాత్యాయని పాత్రలో శివాని కూడా ఆకట్టుకుంది. ఈమె ఇదివరకే ఓ తెలుగు సినిమాలో చేసింది. అయితే ఈమె యాక్టింగ్‌తోపాటు సింగర్ కమ్ ట్రైన్డ్ కూచిపూడి డ్యాన్సర్ కూడా. 1988లో హైదరాబాదులో పుట్టిన శివానీ.. చిన్నతనం నుంచే కూచిపూడి నేర్చుకుంది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్‌లో డిగ్రీ చేసింది. 'అంత?ర్గత' అనే షార్ట్ ఫిల్మ్‌తో నటిగా మారింది. 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్‌లో నటించింది. న్ స్టాలో చూసి 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' చిత్రంలో ఛాన్స్ ఉందని శివానికి తెలిసింది.

## స్వాతిముత్యం డైరెక్టర్‌తో సంతోష్ శోభన్ కామెడీ ఎంటర్‌టైనర్



గోల్కొండ హైస్కూల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై లీడ్ రోల్‌లో డెబ్యూ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు సంతోష్ శోభన్. కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుంటాడు సంతోష్ శోభన్. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా సంతోష్ శోభన్‌కు ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం పడటం లేదు. ఇదిలా ఉంటే ఈ యంగ్ యాక్టర్ స్వాతిముత్యం ఫేం లక్ష్మణ్ కే కృష్ణ డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడు. లక్ష్మణ్ కే కృష్ణ చాలా రోజులకు సంతోష్ శోభన్‌కు సెట్టయ్యే కథాంశంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడట. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందట. బెల్లంకొండ గణేశ్‌ను పరిచయం చేస్తూ తెరకెక్కించిన స్వాతిముత్యం విక్కీ డోనర్ లైన్‌లో సాగుతూ ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సపోర్ట్‌తో సినిమా చాలా మంది ప్రేక్షకులకు రీచ్ అవ్వగా.. భావోద్వేగపూరిత అంశాలను హ్యాండిల్ చేయడంలో లక్ష్మణ్ కే కృష్ణ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కాగా ఇదిలా ఉంటే సంతోష్ శోభన్ ఇప్పటికే మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. కపుల్ ఫ్రెండ్లీ, జోరుగా హుషారుగా షికారు పోదామా సినిమాలతోపాటు మరో ప్రాజెక్ట్‌ను కూడా ఓకే చేశాడు.

# తమిళం, మలయాళ విజేతలు వీళ్లే!



దుబాయ్ వేదికగా 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుక ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తమిళ, మలయాళ చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. కోలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా అమరన్, మలయాళం నుంచి ఉత్తమ చిత్రంగా 'మంజుమ్మల్ బాయ్స్' ఎన్నికయ్యాయి. ఇక తమిళ్‌లో ఉత్తమ నటి అవార్డ్‌ను అమరన్‌కు గాను సాయి పల్లవికి లభించింది. ఉత్తమ నటుడిగా 'పృథ్వీరాజ్ సుకుమారన్' (ది గోట్ లైఫ్) నిలిచాడు. తమిళంలో అమరన్, మహారాజా, లబ్బర్ పందు చిత్రాలకు, మలయాళంలో ది గోట్ లైఫ్ చిత్రానికి అత్యధిక అవార్డులు వచ్చాయి.

'సైమా' విజేతలు (కోలీవుడ్)

ఉత్తమ చిత్రం : అమరన్
ఉత్తమ దర్శకుడు: రాజ్ కుమార్ పెరియసామి(అమరన్)
ఉత్తమ నటి : సాయి పల్లవి(అమరన్)
ఉత్తమ విలన్ : అనురాగ్ కశ్యప్(మహారాజా)
ఉత్తమ సంగీత దర్శకుడు : జీవీ ప్రకాశ్ (అమరన్)
ఉత్తమ కమెడియన్ : బల శరవణన్(లబ్బర్ పందు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : కార్తి (మెయ్యజగన్)
ఉత్తమ నటి(క్రిటిక్స్): దుషారా విజయన్ (రాయన్)
ఉత్తమ దర్శకుడు(క్రిటిక్స్): నిథిలన్ సామినాథన్(మహారాజ)
ఉత్తమ నూతన దర్శకుడు: తమిళరాసన్(లబ్బర్ పందు)

'సైమా' విజేతలు (మాలీవుడ్)

ఉత్తమ చిత్రం : మంజుమ్మల్ బాయ్స్'
ఉత్తమ దర్శకుడు: బ్లెస్సీ (ది గోట్ లైఫ్)
ఉత్తమ నటి : ఊర్వశి(ఉళ్లొళుక్కు)
ఉత్తమ విలన్ : జగదీష్(మార్కో)
ఉత్తమ సంగీత దర్శకుడు : దిబు నినన్ థామస్(ఏఆర్ఎం)
ఉత్తమ కమెడియన్ : శ్యామ్ మోహన్(ప్రేమలు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : ఉన్ని ముకుందన్(మార్కో)
ఉత్తమ నూతన దర్శకుడు: జోబూ జార్జ్(పని)
ఉత్తమ నూతన నటుడు(క్రిటిక్స్) : కేఆర్ గోకుల్(ది గోట్ లైఫ్)

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com